RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 325 పేజీలు - 08 గురువారం 16 అక్టోబర్ 2025

## రాజేంద్రనగర్‌లో హైడ్రా కూల్చివేతలు

**- 4 పార్కులకు విముక్తి కలిగించినట్లు వెల్లడి**

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్15:** హైదరాబాద్ శివారు రాజేంద్రనగర్ పరిధిలో ఆక్రమణలను హైడ్రా తొలగించింది. బద్వేల్-ఉప్పరపల్లి గ్రామాల్లో జనచైతన్య లేఔట్ ఫేజ్ 1, 2లో కబ్జాకు గురైన 4 పార్కులకు విముక్తి కల్పించింది. 19,878 గజాల భూమిని ఆక్రమణదారుల నుంచి స్వాధీనం చేసుకుంది. దీని విలువ రూ.139 కోట్లకు పైగా ఉంటుందని అంచనా. దాదాపు 120 ఎకరాల్లో ఫేజ్ 1, 2 హుడా అప్రూవల్ పేరుతో ఏర్పాటు చేసిన లేఔట్‌లో పార్కులు కబ్జాకు గురవుతున్నాయని హైడ్రా ప్రజావాణికి ఫిర్యాదులు అందాయి. రెవెన్యూ, మున్సిపల్ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించిన అనంతరం కబ్జా జరిగినట్లు నిర్ధరించారు. బుధవారం ఆక్రమణలను హైడ్రా సిబ్బంది తొలగించారు. ప్రహరీలు నిర్మించుకుని వేసిన షెడ్‌లు, రూమ్‌లను తొలగించారు. ఫెన్సింగ్ నిర్మాణ పనులు చేపట్టారు.






## నేడు శ్రీశైలంలో భ్రమరాంబ మల్లికార్జునిడిని దర్శించుకుంటా...

- రూ.13, 400 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు
- ఎక్స్ వేదికగా మోడీ తెలుగులో ట్వీట్

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, అక్టోబర్ 15:** ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కర్నూలు జిల్లా లో గురువారం పర్యటించనున్నారు. ప్రధాని మోదీ పర్యటన నేపథ్యంలో అధికారులు పటిష్ట ఏర్పాట్లు చేశారు. ప్రధాని పర్యటనలో ఎలాంటి లోటు పాట్లు లేకుండా మిగతా2లో...

# జర్నలిస్టుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత

**- త్వరలో అక్రిడిటేషన్ పాలసీ**

**- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**



**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్15:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. పాత్రికేయుల కోసం ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన జర్నలిస్టులకు అందేలా విధి విధానాలను రూపొందిస్తున్నామని తెలిపారు. బుధవారం నాడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో మీడియా అకాడమి ఛైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి, సమాచార పౌరసంబంధాల శాఖ కమిషనర్ సిహెచ్. ప్రియాంక, సిపిఆర్‌వో మల్సూర్ తో కలిసి అక్రిడిటేషన్ పాలసీపై సుదీర్ఘంగా చర్చించారు. మంత్రి పొంగులేటి మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టుల గౌరవాన్ని కాపాడేవిధంగా శాస్త్రీయ పద్ధతిలో అక్రిడిటేషన్ పాలసీ ఉండాలని అధికారులను ఆదేశించారు. వీలైనంత త్వరగా అక్రిడిటేషన్ కార్డులను జారీ చేయడానికి ఈనెల చివరినాటికి పాలసీ విధివిధానాలను కొలిక్కితీసుకురావాలని ఆదేశించారు.

## వందేభారత్ 4.0 వర్షన్ అభివృద్ధి

**● కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్**



**తొలి అక్షరం/న్యూఢిల్లీ, అక్టోబర్ 15:** భారతదేశపు సెమి-హై-స్పీడ్ రైళ్ల జాబితాలో తర్వాత వర్షన్ రానుంది. వందేభారత్ 4.0 ను అభివృద్ధి చేయనున్నట్లు రైల్వేమంత్రి అశ్విని వైష్ణవ్ బుధవారం ప్రకటించారు. ఎగుమతి గిరాకీలకు అనుగుణంగా దాని రూపకల్పన ఉంటుందని వెల్లడించారు. రైళ్ల ఆధునిక సాంకేతికత విషయంలో దేశాన్ని గ్లోబల్ సప్లయిర్‌గా మార్చేదిశగా ఇది కీలక అడుగు మిగతా2లో...

## పుట్టెడు దుఖంలో ఉన్న ఆడబిడ్డను అవమానిస్తారా...?

- మాగంటి సునీతను అవమానించేలా మంత్రులు మాట్లాడుతారా
- చిల్లర రాజకీయాలు చేస్తున్న కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాల్సిందే
- కాంగ్రెస్, బిజెపిలు రాష్ట్రానికి చేసిందేమీ లేదు
- మండిపడ్డ బిఆర్ఎస్ నేత హరీష్ రావు



**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్15:** భర్తను కోల్పోయి పుట్టెడు దుఖంలో ఉన్న ఆడబిడ్డను అవమానించే విధంగా కాంగ్రెస్ మంత్రులు మాట్లాడటం దుర్మార్గమని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదేనా కాంగ్రెస్ సంస్కృతి అని విమర్శలు చేశారు. జూబ్లీహిల్స్ ప్రజల ఆశీర్వాదంతో మాగంటి గోపీనాథ్ గెలిచారని తెలిపారు. దురదృష్టవశాత్తూ గోపీనాథ్ చనిపోయారని... ఆ కుటుంబాన్ని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలిపించాలని కోరారు. మాగంటి గోపీనాథ్‌కి పెళ్లికాని ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారని పేర్కొన్నారు. భర్తను కోల్పోయిన భార్య, తండ్రిని కోల్పోయిన పిల్లలు మిగతా2లో...

## జూబ్లీహిల్స్‌లో సాకులు వెదుకుతున్న బిఆర్ఎస్

**- ఓటమి భయంతో ముందే కుంటిసాకులు: శ్రీధర్ బాబు**






## మావోయిస్టులకు వరుస దెబ్బలు

- సిఎం ఫడ్నవీస్ ముందు లొంగిపోయిన మల్లోజుల
- అదే బాటలో తక్కళ్లపల్లి వాసుదేవరావు
- నేడు ఛత్తీస్ గడ్ సిఎం ముందు లొంగిపోతారని ప్రచారం
- సుక్మా జిల్లా ఎస్పీ కిరణ్ చవాన్ ఎదుట 27 మంది లొంగుబాటు

**తొలి అక్షరం/నాగపూర్/హైదరాబాద్, అక్టోబర్ 15:** ఏరివేత తప్పదు..లొంగిపోతే బతికిపోతారని కేంద్ర హోంమంత్రి హెచ్చరికల నేపథ్యంలో మావోయిస్టులు భారీగా మిగతా2లో...



## హ్యామ్ రోడ్ల నిర్మాణంపై నేటి కేబినేట్‌లో నిర్ణయం

**- అధికారులతో సమీక్షించిన మంత్రి కోమటిరెడ్డి**

**తొలి అక్షరం/హైదరాబాద్, అక్టోబర్ 15:** హ్యామ్ రోడ్లు, టిమ్స్ హాస్పిటల్స్ వంటి పలు ప్రాజెక్టులపై చర్చించామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు, గత ప్రభుత్వం రోడ్ల నిర్మాణంలో తీవ్ర నిర్లక్ష్యం చూపిన కారణంగా, ప్రభుత్వం హ్యామ్ విధానంలో పెద్ద ఎత్తున రాష్ట్ర రోడ్లు నిర్మించాలనే నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు.రోడ్లు, భవనాలు శాఖపై సమీక్ష నిర్వహించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నేటి కేబినెట్‌లో కీలక నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు. ఎర్రమంజిల్ ప్రధాన కార్యాలయంలోని సమావేశంలో మంత్రి సమీక్షించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రోడ్ల నిర్మాణంపై సీరియస్‌గా ఉన్నారని, రాష్ట్రంలో నాణ్యమైన రోడ్లు త్వరితగతిన పూర్తి చేయాలని దృష్టి సారిస్తున్నట్లు మంత్రి మిగతా2లో...

## జూబ్లీహిల్స్ బిజెపి అభ్యర్థిగా లంకల దీపక్ రెడ్డి

**- ఖరారు చేసిన బిజెపి అధిష్టానం**



**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 15:** జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికకు అభ్యర్థిని భాజపా ప్రకటించింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక వేళ.. బీజేపీ అభ్యర్థిని ఆ పార్టీ అగ్రనాయకత్వం ఖరారు చేసింది. లంకల దీపక్‌రెడ్డి పేరు ఆ పార్టీ అధిష్ఠానం ఖరారు చేసింది. ఈ మేరకు పార్టీ వర్గాలు వెల్లడించాయి. 2023 ఎన్నికల్లోనూ దీపక్‌రెడ్డి జూబ్లీహిల్స్ భాజపా అభ్యర్థిగా పోటీ చేశారు. ప్రస్తుతం హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడిగా ఉన్నారు. అభ్యర్థి ఎంపిక కోసం నియోజకవర్గంలోని పలువురి సీనియర్ల పేర్లను బీజేపీ పరిగణలోకి తీసుకుంది. అందుకు సంబంధించిన జాబితాను రూపొందించి.. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు న్యూఢిల్లీ తీసుకు వెళ్లి.. బీజేపీ అధిష్టానం ముందు ఉంచారు. అధిష్టానం లంకల దీపక్ రెడ్డిని ఎంపిక మిగతా2లో...




## కాందహార్‌లో పాక్ వైమానిక దాడులు

**- 12 మంది అఫ్గన్ పౌరుల మృతి**

# పదేళ్ల అభివృద్ధికి..రెండేళ్ల అరాచకానికి మధ్య పోరు

**● జూబ్లీహిల్స్‌లో సునీత నామినేషన్‌లో పాల్గొన్న కెటిఆర్ ● జూబ్లీహిల్స్ నుంచి బిఆర్ఎస్ విజయయాత్ర అన్న కెటిఆర్**

**తొలి అక్షరం/హైదరాబాద్, అక్టోబర్ 15:** జూబ్లీహిల్స్‌లో జరుగుతున్న ఎన్నిక పార్టీలు, ఇద్దరు వ్యక్తుల మధ్య జరుగుతున్న ఎన్నిక కాదని.. పదేండ్ల అభివృద్ధి, పాలనకి.. రెండు సంవత్సరాల అరాచక పాలనకి మధ్య జరుగుతున్న ఎన్నిక అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ల కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. పదేళ్ల రైతుబంధు పాలనకు, రెండు సంవత్సరాల రాక్షస పాలనకి మధ్య జరుగుతున్న ఎన్నికగా పేర్కొన్నారు. జూబ్లీహిల్స్‌లో ఆడబిడ్డ గెలుపు కోసం రాష్ట్రంలోని కోటి 67 లక్షల మంది ఆడబిడ్డలు ఎదురు చూస్తున్నారని.. ఆమె గెలుపుతోనైనా ప్రభుత్వం ఆడబిడ్డలకు ఇచ్చిన హామీ మేరకు నెలకు రూ.2500 ఇస్తుందని ఆశిస్తున్నారన్నారు. లక్షల మంది రైతన్నలు ఈమె గెలుస్తుందని ఆశిస్తున్నారని తెలిపారు.ఆ తర్వాతే తమకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ అమలు చేస్తుందని.. రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి, తర్వాత మోసపోయిన యువతి యువకులు ఎదురు చూస్తు



న్నానన్నారు. తమ ఇళ్లు కూలగొట్టిన అరాచకాలను చూసిన తర్వాత, ఈ ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి గెలవాలని, ఆ అరాచకాలు ఆగాలని హైదరాబాద్ నగర పేదలు మిగతా2లో...

# మావోయిస్టులకు వరుస దెబ్బలు

(మొదటి పేజీ తరువాయి)

లొంపోతున్నారు. లొంగిపోయిన వారు బతికిపోతే.. లొంగని వారు తూటలకు బలవుతున్నారు. వచ్చే మార్చిలోగా మావోలను అంతం చేస్తామని, ఆపరేషన్ కగార్ చేపట్టి వందలాది మందిని మట్టుపెట్టారు. ఈ క్రమంలో కేంద్ర కమిటీ, పొలిట్ బ్యూరో, సెంట్రల్ మిలిటరీ కమిషన్ సభ్యుడు మల్లోజుల వేణుగోపాల్‌రావు అలియాస్ అభయ్ అధికారికంగా పోలీసులకు లొంగిపోయిన సంగతి తెలిసిందే. మహారాష్ట్ర సీఎం ఫడ్నవీస్ సమక్షంలో ఆయన ఆయుధాలు అప్పగించారు. ఇదిలావుంటే మావోయిస్టు పార్టీకి మరో బిగ్ షాక్ తగిలింది. మల్లోజుల బాటలో కీలక నేతలు నడిచేందుకు సిద్ధమయ్యారు. మావోయిస్టు అగ్రనేత, కేంద్ర కమిటీ సభ్యుడు తక్కళ్లపల్లి వాసుదేవరావు అలియాస్ ఆశన్న పోలీసుల ఎదుట లొంగిపోయేందుకు రెడీ అయ్యారు. గురువారం ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయ్ ముందు ఆశన్న లొంగిపోనున్నారని సమాచారం. ఆయనతో పాటు మరో 70 మంది మావోయిస్టులు కూడా సీఎం ముందు జనజీవన స్రవంతిలో కలవనున్నారు. బుధవారం ఛత్తీస్‌గఢ్ లోని సుక్మా జిల్లాలో 27 మంది మావోయిస్టులు లొంగిపోయినట్లు ప్రకటించారు. వీరిపై రూ.50లక్షల రివార్డు ఉంది. సీపీఐ (మావోయిస్టు) కేంద్ర కమిటీ, పొలిట్ బ్యూరో, సెంట్రల్ మిలిటరీ కమిషన్ సభ్యుడు మల్లోజుల వేణుగోపాల్‌రావు అలియాస్ అభయ్ అధికారికంగా పోలీసులకు లొంగిపోయిన సంగతి తెలిసిందే. మహారాష్ట్రలో ఈ మేరకు మల్లోజులను పోలీసులు మీడియా ముందుకు తీసుకొచ్చారు. మహారాష్ట్ర సీఎం ఫడ్నవీస్ సమక్షంలో ఆయన ఆయుధాలు అప్పగించారు. ఈ రెండు షాకులతో మావోస్టులు అల్లాడుతుంటే.. తాజాగా ఆశన్న లొంగిపోతున్నారనే వార్త.. వారికి మరో దెబ్బ తగినట్లే అని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయ పడుతున్నారు. మావోయిస్టు పార్టీ అగ్రనేత, దాదాపు రెండో స్థానంలో చలామణి అవుతున్న మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ అభయ్ ఆయుధాలను వీడి జనజీవన స్రవంతిలో కలిశారు. 60 మంది ఉద్యమ సహచరులతో కలిసి బుధవారం ఆయన మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ ఎదుట అధికారికంగా లొంగిపోయారు. సీఎం సమక్షంలో వీరంతా తమ ఆయుధాలను పోలీసులకు అప్పగించారు. మల్లోజుల, ఆయన బృందాన్ని సీఎం ఫడణవీస్ జన జీవన స్రవంతిలోకి ఆహ్వానించారు. తీవ్ర ఒడిదొడుకులతో సాయుధ ఉద్యమం బలహీనపడుతోందన్న ప్రచారం నేపథ్యంలో మావోయిస్టు పార్టీకి ఇది ఇబ్బందికర పరిణామంగా గమనించాలి. మావోయిస్టు పార్టీ వైఖరి సరిగా లేదంటూ కొన్ని రోజులుగా మల్లోజుల బహిరంగ లేఖలు రాస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే పార్టీలో దశాబ్దాలుగా జరుగుతున్న తప్పిదాలకు తానే కారణమని పేర్కొంటూ అత్యున్నత నిర్ణాయక కమిటీ పొలిట్‌బ్యూరో నుంచి వైదొలిగారు. తాజాగా ఉద్యమాన్ని పూర్తిగా వదిలిపెట్టి అజ్ఞాతం వీడారు. మల్లోజులపై వందకు పైగా కేసులు ఉన్నాయి.మల్లోజుల సొంత రాష్ట్రం తెలంగాణ. పెద్దపల్లికి చెందిన మల్లోజుల వెంకటయ్య, మధురమ్మ దంపతులకు వేణుగోపాల్‌రావు మూడో సంతానం. తెలంగాణ సాయుధ పోరాటంలో పనిచేసిన తండ్రి నుంచే వేణుగోపాల్, ఆయన రెండో అన్న కోటేశ్వరరావు స్ఫూర్తి పొందారు. చదువు పూర్తయిన అనంతరం తన అన్న పిలుపు మేరకు ఉద్యమంలో ప్రవేశించారు. పార్టీలో ఆయనను అభయ్, సోను, భూపతి, వివేక్ పేర్లతో పిలిచేవారు. వీరిలో పది మంది మహిళలు ఉన్నారు. లొంగిపోయిన వారిపై మొత్తం రూ.50 లక్షల రివార్డు ఉన్నట్లు ఎస్పీ తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో మావోయిస్టులు అడవి బాట వీడి జనజీవన స్రవంతిలోకి రావాలని సూచించారు. మావోయిస్టు కంచుకోట బస్తర్‌లో సైతం గడ్చిరోలి తరహా భారీ ఎత్తున మావోయిస్టులు లొంగిపోయేందుకు రంగం సిద్ధం చేసుకున్నట్లు తెలుస్తోంది. మావోయిస్టు పార్టీ ఉత్తర బస్తర్ డివిజన్ ఇన్‌ఛార్జి రాజ్ మాన్ సహా పలువురు లొంగిపోనున్నట్లు సమాచారం. బస్తర్ ఐజీ సుందర్ రాజ్, కాంకేర్ ఎస్పీ ఇంద్ర కళ్యాణ్ ఈ మేరకు మావోయిస్టులతో చర్చలు జరుపుతున్నారు.

# పుట్టెడు దుఖంలో ఉన్న ఆడబిడ్డను అవమానిస్తారా...?

(మొదటి పేజీ తరువాయి)

ఎంతో దుఖంలో ఉన్నారని చెప్పుకొచ్చారు. ఈ సమయంలో కాంగ్రెస్ మంత్రులు మాగంటి సునీతని అవమానించే విధంగా నానా మాటలు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. విజ్ఞత మరిచి, విచక్షణ లేకుండా చిల్లర రాజకీయాలు చేస్తున్నారని ఫైర్ అయ్యారు. ప్రజలు విజ్ఞులని.. మంచి, చెడులని ఆలోచిస్తారని తెలిపారు. మాగంటి గోపీనాథ్ సతీమణి సునీతని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలిపించాలని కోరారు హరీశ్‌రావు.బుధవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బీజేపీ నుంచి పలువురు నేతలు బీఆర్ఎస్ లోకి చేరారు. హరీశ్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ నాయకులు, కార్యకర్తలకి గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. ఒక ఆడబిడ్డను ఆశీర్వదించాలనే పలువురు బీజేపీకి రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరారని చెప్పుకొచ్చారు. రాష్ట్రానికి కాంగ్రెస్, బీజేపీ ఏం చేసిందనేది ఒకసారి ప్రజలు ఆలోచించాలని సూచించారు. తెలంగాణకి కాంగ్రెస్, బీజేపీ ద్రోహం చేశాయని విమర్శించారు హరీశ్‌రావు. కాంగ్రెస్, బీజేపీలు చెప్పేదొకటి, చేసేదొకటని ఎద్దేవా చేశారు. రాహుల్ గాంధీ మొహబ్బత్‌కి దుకాణ్ అని అంటారని.. ప్రధానమంత్రి నరేంద్రమోదీ సబ్ కా సాత్.. సబ్ కా వికాస్ అంటారని తెలిపారు. కానీ తెలంగాణ రాష్ట్రంలో జరుగుతోంది ఏమిటి..?.. హైడ్రా పేరిట పేదవారి ఇళ్లు కూలగొట్టడం మొహబ్బత్ దుకాణ్ ఆ..? అని ప్రశ్నించారు. బడా బాబుల ఇళ్లు ఎందుకు కూలగొట్టడం లేదని నిలదీశారు. గరీబోళ్ల ఇల్లు కూలగొట్టి వేల కుటుంబాలను రోడ్డుమీదకి సీఎం రేవంత్‌రెడ్డి తెచ్చారని ధ్వజమెత్తారు. ఈ విషయంలో రేవంత్‌రెడ్డిని రాహుల్ గాంధీ ఎందుకు ప్రశ్నించడం లేదని ఫైర్ అయ్యారు. రాహుల్ గాంధీ బిహార్‌లో ఓటు చోరీ అంటున్నారని... జూబ్లీహిల్స్ ఎన్నికల్లో రేవంత్‌రెడ్డి మాత్రం ఓటు చోరీ చేస్తుంటే రాహుల్ గాంధీ ఎందుకు మాట్లాడటం లేదని నిలదీశారు. జూబ్లీహిల్స్ ఎన్నికలో రేవంత్‌రెడ్డి ఓటు చోరీ చేయకుండా నిజాయితీగా ఉండాలని చెప్పాల్సిన బాధ్యత రాహుల్ గాంధీకి లేదా అని ప్రశ్నించారు హరీశ్‌రావు. 'జూబ్లీహిల్స్‌లో భర్తను కోల్పోయిన సునీతని ఒడగొట్టాలని.. 20 వేల దొంగ ఓట్లను కాంగ్రెస్ కూడగట్టింది. మహిళలకు నెలకు రూ.2,500 ఇస్తామని అన్నారు. ప్రతి అక్కకు, చెల్లెకు కాంగ్రెస్ రూ.55,000 బాకీ పడింది. జూబ్లీహిల్స్‌లో మహిళలకు ఒక్కొక్కరికీ రూ.55,000 ఇచ్చి రేవంత్‌రెడ్డి సర్కార్ ఓటు అడగాలన్నారు. వృద్ధులకు రూ.4,000 పెన్షన్ ఇస్తా అన్నారని.. ఇవ్వకుండా మోసం చేశారు. ఒక అవ్వకు, తాతకు రూ.44,000 రేవంత్‌రెడ్డి బాకీపడ్డారు. రేవంత్‌రెడ్డి చేసిందేముంది.. హైడ్రా పేరుతో పేదల ఇండ్లు కూలగొట్టుడు తప్ప అని ఎద్దేవా చేశారు. కేసీఆర్ ప్రతి బస్తీకి బస్తీ దవాఖాన పెట్టారు. హైదరాబాద్‌లో 350 బస్తీ దవాఖానాలని కేసీఆర్ ఏర్పాటు చేశారు. కేసీఆర్ హయాంలో ఏర్పాటు చేసిన బస్తీ దవాఖానాల్లో రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత కనీసం మందులు ఇవ్వలేని పరిస్థితి ఉందన్నారు. బీఆర్ఎస్ హయాంలో గర్భిణులు డెలివరీకి పోతే ప్రభుత్వ ఆస్పత్రిలో డెలివరీ చేసి కేసీఆర్ కిట్ ఇచ్చి ఆటోలో ఇంటికాడ దిగబెట్టాం. రేవంత్‌రెడ్డి సర్కార్‌లో బతుకమ్మ చీరలు, దళిత బంధు, బీసీ బంధు, మైనార్టీ బంధు ఇవ్వట్లేదు. కేసీఆర్ హయాంలో 20,000 లీటర్ల నీళ్లు ఉచితంగా ఇస్తే.. ఇప్పుడు రేవంత్‌రెడ్డి నల్లా బిల్లు వసూలు చేస్తున్నారు. కేసీఆర్ హయాంలో గరీబోళ్లకి నీళ్లు ఉచితంగా ఇచ్చాం. భాగ్యనగరంలో నల్లా సమస్యలు పెరిగాయి. అధికారులు నల్లా బిల్లులు వసూలు చేస్తున్నారు. కాంగ్రెస్‌ని జూబ్లీహిల్స్ ఎన్నికలో ఓడిస్తేనే బుద్ధి వస్తుంది' అని హరీశ్‌రావు విమర్శించారు. 'తెలంగాణలో ఆరు గ్యారెంటీలని 100 రోజుల్లో అమలు చేస్తామని సోనియా గాంధీ, రాహుల్ గాంధీతో చెప్పించారు. ఇప్పుడు ఆరు గ్యారెంటీలని పూర్తిగా అమలు చేయడం లేదు. జూబ్లీహిల్స్‌లో బీజేపీకి డిపాజిట్ రావడమే కష్టం. భర్తను కోల్పోయిన ఆడబిడ్డను మీరందరూ దీవించాలి. బీజేపీ సబ్ కా సాత్.. సబ్ కా వికాస్ అంటుంది. కానీ గోదావరి పుష్కరాలకు.. ఆంధ్రప్రదేశ్‌కి రూ.100కోట్లు ఇచ్చి తెలంగాణకు గుండు సున్నా ఇచ్చింది. ఇది సబ్ కా సాత్.. సబ్ కా వికాస్ ఎలా అవుతోంది..?. తెలంగాణ నీటిని దోపిడీ చేసే బనకచర్ల ప్రాజెక్టుకి బీజేపీ ప్రభుత్వం మద్దతిస్తోంది. అనుమతులు ఇస్తోంది. తెలంగాణకు ఏమి ఇస్తున్నారో బీజేపీ నాయకులు చెప్పాలి. దేశంలో 157 మెడికల్ కాలేజీలు ప్రకటిస్తే ఒక్క మెడికల్ కాలేజీని కూడా తెలంగాణకు ఇవ్వలేదన్నారు. 'తెలంగాణలో బీజేపీకి 8 ఎంపీలను గెలిపిస్తే.. రాష్ట్రానికి మీరు చేసిన మంచి ఇదేనా. గోధుమలకు రూ.2,585, వడ్లకు రూ.2,369 ఇస్తున్నారని... గోధుమలకు ఓ నీతి వడ్లకు మరో నీతి ఉంటుందా..?. అన్నారు. 2014లో బీజేపీ అధికారంలో వచ్చిన నాడు గోధుమలకు, వడ్లకు రూ.1400 మద్దతు ధర ఉండేది. గోధుమలకు మద్దతుధర పెంచి వడ్లకు పెంచకపోవడం తెలంగాణ రైతులకు అన్యాయం చేయడమేనన్నారు. కాంగ్రెస్‌కి నిజాయితీ ఉంటే బాకీ కార్డు పంపిస్తాం. మీరు పడ్డ బాకీని చెల్లించి జూబ్లీహిల్స్‌లో ఓటు అడగాలని పేర్కొన్నారు. తెలంగాణ గొంతు నొక్కడంలో కాంగ్రెస్, బీజేపీ దొందూ దొందే. కేసీఆర్ హయాంలో హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెరిగింది. ఆడపిల్ల పెళ్లికి కల్యాణలక్ష్మి, గర్భిణులకి కేసీఆర్ కిట్టు ఇచ్చాం. రూ.2000ల పెన్షన్ ఇచ్చి అవ్వాతాతల గౌరవం పెంచాం. షీ టీమ్స్‌తో ఆడపిల్లల భద్రత పెంచాం. కాంగ్రెస్‌వి మొసలి కన్నీళ్లు, ఆపద మొక్కులు తప్పా ప్రజల సంక్షేమం పట్టదని విమర్శించారు.

## హ్యామ్ రోడ్ల నిర్మాణంపై నేటి కేబినేట్‌లో నిర్ణయం

(మొదటి పేజీ తరువాయి)

పేర్కొన్నారు. రేపు క్యాబినెట్‌లో తీసుకునే నిర్ణయం రాష్ట్ర రోడ్ల నిర్మాణానికి మైలురాయిగా ఉంటుందని, వచ్చే 30 నెలల్లో తెలంగాణలో 'దేశంలోనే బెస్ట్ రోడ్స్' అనే పేరుని అందించగల నిర్మాణాలు పూర్తి చేయాలని లక్ష్యం పెట్టుకున్నామని మంత్రి కోమటిరెడ్డి తెలిపారు. రోడ్ల నిర్మాణం దశలవారీగా, హ్యామ్ విధానం ప్రకారం అమలు చేయబడనుంది. అదేవిధంగా, పేద ప్రజలకు కార్పోరేట్ స్థాయి వైద్యం అందించే టిమ్స్ హాస్పిటల్స్ పనుల్లో వేగం పెంచి, అత్యంత త్వరలో ప్రారంభించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు కూడా ఆయన తెలిపారు.

## రెండు బైకులు ఢీకొని వ్యక్తి మృతి

**తొలి అక్షరం/సంగారెడ్డి,అక్టోబర్15:** ఎదురుగా వస్తున్న రెండు బైకులు ఢీకొని కేతావత్ శర్మన్ నాయక్ (55) అనే వ్యక్తి మృతి చెందారు. సంఘటన చిలిపిచెడ్ మండలం సోమక్కపేట్ శిలంపల్లి రోడ్ మార్గంలో జరిగింది. ఎస్సై నర్సింహులు తెలిపిన వివరాల ప్రకారం.. రహీంగూడ తండా గ్రామపంచాయతీ పరిధిలోని అంబర్య తాండకు చెందిన కేతావత్ శర్మన్ నాయక్ (55) శిలాంపల్లి నుండి తన ఇంటికి వస్తున్న మార్గమధ్యంలో రెండు బైకులు ఢీకొని శర్మన్ నాయక్ అక్కడికక్కడే మృతి చెందారు. సోమక్కపేట గ్రామానికి చెందిన బందెల్లి, గంగిరెడ్డుల గూడెంకు చెందిన శ్రీనుకు గాయాలు కాగా ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.మృతున్ని జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి పోలీసులు తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నర్సింలు తెలిపారు.

## అంతరిక్ష మిషన్లలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్

- రోబోటిక్స్ బిగ్ డేటా వంటివాటి ఉపయోగం: ఇస్రో ఛైర్మన్ వి. నారాయణన్ వెల్లడి



**తొలి అక్షరం/బెంగళూరు,అక్టోబర్15:** అంతరిక్ష మిషన్లలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్ బిగ్ డేటా వంటివాటిని ఉపయోగించడానికి చర్యలు తీసుకుంటున్నామని ఇస్రో ఛైర్మన్ వి. నారాయణన్ అన్నారు. వికసిత భారత్‌కు దూతగా 2040లో భారతీయ వ్యోమగామి చందమామపై అడుగుపెట్టనున్నాడని నారాయణన్ పేర్కొన్నారు. అంతరిక్ష రంగ అభివృద్ధి కోసం ప్రస్తుతం ఇస్రో అనేక ప్రతిష్టాత్మక ప్రాజెక్టులు చేపట్టినట్లు నారాయణన్ వెల్లడించారు. వాటిలో 80వేల కేజీలను మోసుకెళ్లే రాకెట్లను తయారుచేయడం, 2026లో వ్యోమమిత్ర అనే రోబోను అంతరిక్షంలోకి పంపడం, 2035 నాటికి జాతీయ అంతరిక్ష కేంద్రం, చంద్రుడిపై అధ్యయనం కోసం వీనస్ ఆర్బిటర్ మిష ఏర్పాటు వంటి లక్ష్యాలను ఏర్పరుచుకున్నామన్నారు. 2027లో చేపట్టబోయే మానవ సహిత గగనయాత్ర మిషన్ ట్రాక్‌లో ఉందని వెల్లడించారు. 2040 నాటికి తొలి మానవసహిత జాబిల్లి యాత్ర చేపట్టాలని ప్రధాని దిశానిర్దేశం చేశారని..అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్ మారేందుకు అంతరిక్ష కార్యక్రమంలో ఈ యాత్ర కీలకపాత్ర పోషిస్తుందన్నారు. పీటీఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఇస్రో ప్రణాళికలను పంచుకున్న వి. నారాయణన్ గగన్‌యాన్‌లో భాగంగా తాము మరిన్ని ప్రయోగాలకు సిద్ధమవుతున్నట్లు తెలిపారు. చంద్రుడి ఉపరితల నమూనాలను భూమికి తీసుకొచ్చేందుకు 2027లో ప్రతిష్టాత్మక చంద్రయాన్-4 ప్రయోగాన్ని చేపట్టనున్నట్లు వివరించారు. కొన్నేళ్ల క్రితం అంతరిక్షరంగంలో రెండు లేక మూడు స్టార్టప్‌లు మాత్రమే ఉండేవని.. ప్రస్తుతం ఉపగ్రహ తయారీ, ప్రయోగ సేవలు, అంతరిక్ష ఆధారిత డేటా విశ్లేషణలపై అధ్యయం కోసం 300 కంటే ఎక్కువ స్టార్టప్‌లు పనిచేస్తున్నాయని ఇస్రో చీఫ్ అన్నారు. వ్యవసాయం, విపత్తు ప్రతిస్పందన, నిర్వహణ, టెలికమ్యూనికేషన్, రియల్-టైమ్ రైలు, వాహన పర్యవేక్షణలో ఉపగ్రహ ఆధారిత అనువర్తనాల అధ్యయనానికి ఇవి ఉపయోగపడతాయన్నారు.

# నేడు శ్రీశైలంలో భ్రమరాంబ మల్లికార్జునిడిని దర్శించుకుంటా...

(మొదటి పేజీ తరువాయి)

కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో కర్నూలు జిల్లా పర్యటనపై ప్రధాని మోదీ సోషల్ మీడియా ఎక్స్ వేదికగా ఆసక్తికర ట్వీట్ పెట్టారు. అచ్చమైన తెలుగులో ఈ ట్వీట్ పెట్టారు ప్రధాని మోదీ. ఆంధ్రప్రదేశ్‌లో 'రేపు అంటే అక్టోబర్ 16వ తేదీన పర్యటిస్తాను. శ్రీశైలంలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేస్తాను. ఆ తర్వాత కర్నూలులో రూ.13, 400 కోట్లకు పైగా విలువైన అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొంటాను. ఈ పనులు విద్యుత్, రైల్వేలు, పెట్రోలియం, రక్షణ, పరిశ్రమలతో పాటు మరిన్ని రంగాలకు సంబంధించినవి ఉన్నాయని ప్రధాని మోదీ తన ట్వీట్ ద్వారా వెల్లడించారు.

## వందేభారత్ 4.0 వర్షన్ అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)

కానుందని వెల్లడించారు.సీఐఐ ఇంటర్నేషనల్ రైల్ కాన్ఫరెన్స్‌లో కేంద్రమంత్రి మాట్లాడారు. మోదీ రైల్వేల అభివృద్ధిపై బలంగా దృష్టి సారించిందని వెల్లడించారు.11 ఏళ్లలో 35,000 కిలోమీటర్ల మేర రైల్వే ట్రాక్‌ల నిర్మాణం జరిగిందని చెప్పారు. జపాన్ బుల్లెట్ రైల్ నెట్‌వర్క్ మాదిరిగానే హైస్పీడ్ ప్యాసింజర్ రైల్ కారిడార్‌ను అభివృద్ధి చేయాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు చెప్పారు. గరిష్ఠంగా గంటకు 350 కి.మీ వేగంతో రైలు ప్రయాణించేలా వాటి డిజైన్ ఉంటుందని తెలిపారు.

## జూబ్లీహిల్స్ బిజెపి అభ్యర్ధిగా లంకల దీపక్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

చేసింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నామినేషన్ ప్రక్రియ మరికొద్ది రోజుల్లో ముగియనుంది. దాంతో ఇప్పటికే కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు తమ అభ్యర్థులను ప్రకటించాయి. బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత.. బుధవారం నామినేషన్ దాఖలు చేసారు. జూబ్లీహిల్స్ పెద్దమ్మ గుడిలో ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించారు. మరోవైపు అధికార కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్.. ఎన్ని కల ప్రచారంలో ఇప్పటికే దూసుకు పోతున్నారు. 2023 ఏడాది చివరిలో జరిగిన తెలంగాణ అసెం బ్లీ ఎన్నికల్లో జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా మాగంటి గోపినాథ్ బరిలో దిగి గెలిచారు. అయితే అనారోగ్యం కారణంగా ఆయన ఇటీవల మరణించారు. ఇక బీజేపీ అభ్యర్థిగా లంకల దీపక్ రెడ్డి తాజాగా ప్రకటించింది. ఉప ఎన్నిక పోలింగ్ నవంబర్ 11వ తేదీన జరగను ంది. ఈ ఎన్నికల ఫలితాలు నవంబర్ 14వ తేదీన వెల్లడి కానున్నాయి. అయితే జూబ్లీహిల్స్ ఓటరు ఏ పార్టీకి పట్టం కట్టాడనేది ఆ రోజుతో తెలిపోనుంది. అనారోగ్య కారణాలతో ఈ ఏడాది జూన్ 8న బిఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ కన్నుమూశారు. ఆయన మృతితో ఉప ఎన్నిక అనివార్యమైంది.

## పదేళ్ల అభివృద్ధికి..రెండేళ్ల అరాచకానికి మధ్య పోరు

(మొదటి పేజీ తరువాయి)

కోరుకుంటున్నారన్నారు. మూతపడుతున్న బస్తీ దావఖానాలు, ఉచిత తాగునీరు ఆగిపోతున్న విషయాలు ప్రజలందరూ చూస్తున్నారని.. కాంగ్రెస్ పార్టీ ఒక ఇల్లు కూడా హైదరాబాదులో కట్టలేదని.. కేసీఆర్ కట్టిన హైదరాబాద్‌లో కట్టిన లక్ష ఇళ్లు, ఇచ్చిన ఇళ్ల పట్టాలు, ఇతర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అన్నీ కూడా హైదరాబాద్ నగర ప్రజలకు గుర్తుకు వస్తున్నాయని కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ చేతిలో మోసపోయిన మైనార్టీలకు ఈ ఎన్నిక ఒక అవకాశంగా భావిస్తున్నారని.. ప్రభుత్వంలో ఒక్క మైనార్టీకి కూడా అవకాశం ఇవ్వకుండా దారుణంగా వారిని అవమానపరిచిన మైనార్టీలు, ఈ ఎన్నికను రాష్ట్ర ప్రభుత్వానికి, కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్పడానికి ఒక అవకాశంగా భావిస్తున్నట్లుగా చెప్పారు. తమకు ఇచ్చిన బీసీ డిక్లరేషన్, రిజర్వేషన్లు అన్నీ మోసమని, గుణపాఠం చెప్పడానికి రాష్ట్రవ్యాప్తంగా బీసీలు సిద్ధంగా ఉన్నారని.. దళితబంధు, అభయహస్తం అని చెప్పి మోసం చేసిన దళితులు కూడా ఆగ్రహంతో ఉన్నారని.. తమ అభ్యర్థికి అన్ని వర్గాల నుంచి మద్దతు వెల్లువెత్తుతున్నదని కేటీఆర్ తెలిపారు. కేసీఆర్ ఆధ్వర్యంలో మరోసారి పాలన రావడానికి, హైదరాబాద్ నగరంలో జరుగుతున్న ఈ ఉప ఎన్నిక పునాది కాబోతున్నదన్నారు.

## కాందహార్‌లో పాక్ వైమానిక దాడులు

**తొలి అక్షరం/ఇస్లామాబాద్, అక్టోబర్ 15:** కాందహార్ ప్రావిన్స్‌లోని పాకిస్థాన్-ఆఫ్ఘనిస్థాన్ సరిహద్దులో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పాకిస్థాన్ దళాలు జరిపిన వైమానిక దాడుల్లో 12మందికి పైగా ఆఫ్ఘన్ పౌరులు మృతి చెందినట్టు తెలుస్తోంది. ఇది తాలిబన్ - పాకిస్థాన్ దళాల మధ్య తాజాగా కాల్పులకు దారితీశాయి. దీంతో రెండు పాత మిత్రదేశాల మధ్య వైరం తీవ్రతరమైంది. దీనిపై ఇరుపక్షాలూ ఒకరిపై మరొకరు ఆరోపణలు గుప్పించుకున్నాయి. బుధవారం ఉదయం, కాందహార్‌లోని స్పిన్ బోల్డాక్ జిల్లాపై పాకిస్థాన్ దళాలు తేలికపాటి, భారీ ఆయుధాలతో దాడులు ప్రారంభించాయి. ఫలితంగా 12మందికి పైగా ఆఫ్ఘాన్ పౌరులు అమరులయ్యారు. కనీసం 100 మంది గాయపడ్డారని ఆఫ్ఘన్ ప్రభుత్వ ప్రతినిధి జబిహుల్లా ముజాహిద్ తెలిపారు. పాకిస్థాన్ చేసిన దాడి.. ఒక నివాస భవనాన్ని తాకడంతో ఆ ఇంట్లో చాలామంది పిల్లలు చనిపోయినట్టు తెలుస్తోంది. గాయపడ్డ వారిని హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. దీంతో ఆఫ్ఘన్ దళాలు కూడా ప్రతీకార చర్యకు దిగాయి. కాగా, పాకిస్థాన్ జరిపిన దాడిలో 15మంది పౌరులు మరణించారని ంఈఖ వార్తా సంస్థ నివేదించింది. గాయపడిన వారిలో 80మందికి పైగా మహిళలు, పిల్లలు ఉన్నార ని తెలిపింది. బుధవారం నాడు కాబూల్ శివార్లలో ఒక ఇంధన ట్యాంకర్ పేలింది. ఫలితంగా, భారీ అగ్నిప్రమాదం సంభవించిందని టోలోన్యూస్ నివేదిం చింది. వివాదం తగ్గే సూచనలు కనిపించకపోవడం, పాకిస్థాన్ మంత్రులను చర్చలకు ఆఫ్ఘనిస్తాన్ అనుమతించకపోవడంతో మధ్యవర్తులుగా వ్యవహరించ డానికి ఖతార్, సౌదీ అరేబియాకు ఇస్లామాబాద్ ఫోన్ చేసినట్టు తెలుస్తోంది.

# జూబ్లీహిల్స్‌లో సాకులు వెదుకుతున్న బిఆర్ఎస్

### - ఓటమి భయంతో ముందే కుంటిసాకులు: శ్రీధర్ బాబు

**తొలి అక్షరం/హైదరాబాద్, అక్టోబర్ 15:** జూబ్లీహిల్స్‌లో ఓటమి భయంతో బిఆర్ఎస్ రకరకాల ప్రచారాలు చేస్తోందని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.దేశంలో ఓట్ల చోరీ జరిగిందని చెప్పిందే కాంగ్రెస్ అని గుర్తుచేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఓడిపోతామనే బీఆర్ఎస్ నేతలు సాకులు వెతుకుతున్నారని విమర్శించారు. ఓటర్ల జాబితా తయారు చేసిందే గత బీఆర్ఎస్ ప్రభుత్వమని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానిది రామరాజ్యమని అభివర్ణించారు. తెలంగాణలోని ప్రజలందరూ రామరాజ్యాన్ని కోరుకుంటున్నారని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ఇదిలావుంటే మంత్రుల మధ్య వివాదాలపై మంత్రి శ్రీధర్ బాబు కీలక వ్యాఖ్యలు చేశారు. మంత్రుల మధ్య వివాదాలు లేవని స్పష్టం చేశారు. తాను సీనియర్ కాంగ్రెస్ వాదినని చెప్పుకొచ్చారు. తనకి నీచ రాజకీయం చేసే శక్తి లేదు.. యుక్తి అంతకన్నా లేదని అభిప్రాయం వ్యక్తం చేశారు. తాను పార్టీని నమ్ముకొని ఉన్నానని క్లారిటీ ఇచ్చారు. హైదరాబాద్‌లో బుధవారం మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడారు. పార్టీని నమ్ముకోకుండా అటు, ఇటు పోయే వ్యక్తిని తాను కాదని స్పష్టం చేశారు. తాను పార్టీని బలోపేతం చేసే వ్యక్తినని చెప్పుకొచ్చారు.

## హైకోర్టు ఇచ్చిన స్టేను వెనక్కి తీసుకోవాలని మోటాకోండూర్‌లో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 15:** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రంలో శేషయ్య నగర్ అంబేద్కర్ చౌరస్తాలో బీసీల రిజర్వేషన్ స్థానిక ఎన్నికలు 42 శాతం ఇవ్వాలని హైకోర్టు ఇచ్చిన స్టేను వెనకకి తీసుకోవాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి మెమోరాండం ఇచ్చి నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి బీసీ హక్కుల సాధన కమిటీ మండల అధ్యక్షుడు ఆలేటి బాలరాజు సిపిఐ మండల కార్యదర్శి గాదగాని మాణిక్యం పాల్గొని మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగం రక్షణ కల్పించాలని గత 20 నెలలుగా బీసీ సమాజం ముక్కంటితో కోరుతుంటే బిజెపి ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదని దీనితో రిజర్వేషన్ వ్యతిరేకులు న్యాయస్థానాలను వేదికగా చేసుకొని బీసీ రిజర్వేషన్లకు గండి కొట్టాలని చూస్తున్నారు. బీసీ హక్కుల సాధన సమితి సిపిఐ బీసీల సాధన సమితి సంయుక్తంగా ఆధ్వర్యంలో బీసీ రిజర్వేషన్లను అడ్డుకోవాలని నాటి నుంచి నేటి వరకు బిజెపి చేస్తున్న కుట్రలో భాగంలో బీసీల వ్యతిరేక పార్టీగా బిజెపి అని బీసీలు గుర్తిస్తున్నరు. బిజెపి రెండు నాలుగుల విధానాల వల్ల బీసీల రిజర్వేషన్ తమకు వ్యతిరేకంగా భవనాలతో ఢిల్లీలో రాష్ట్రపతి గల్లీలో గవర్నర్ బీసీ రిజర్వేషన్ బిల్లును ఆమోదం తెలపడం లేదని రాష్ట్రపతి భవనాన్ని రాజభవనాలను ప్రభావితం చేస్తూనే అదృష్టమైన శక్తులు బిజెపి అని ఆయన ఆరోపించారు. బిజెపికి చిత్తశుద్ధి ఉంటే కనీస గవర్నర్ను కలిసి బీసీ రిజర్వేషన్ చట్టానికి ఆమోదముద్ర వేయించేవారని కానీ ఆ పని బీజేపీ చేయడం లేదనీ అన్నారు. బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగం రక్షణ లేదని బీసీలను రాజకీయంగా అణచివేయాలని కుట్రకు పాల్పడుతున్నారని అటువంటి కుట్రలు ఎండగట్టాలని బీసీ రిజర్వేషన్ రక్షణ కూటమి ఏర్పడి తెలిపారు. ఇది బీసీ ఉద్యమానికి ఆరంభం మాత్రమే అని రాష్ట్రంలో ఒక్క శాతం తగ్గిన భవిష్యత్తులో రాష్ట్రం అగ్నిగుండంగా మారుతుందని హెచ్చరించారు. అదేవిధంగా బీసీల 42 % రిజర్వేషన్ పై రాష్ట్రవ్యాప్తంగా అక్టోబరు 18న బందును విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు పల్లె వెంకన్న పల్లె శీను జీవికిలపల్లి పాండు ఎండి గుంశీ తండ రాములు కొరటి కంటి సిద్దయ్య నల్ల రాములు, కొట్టిపాముల సునీల్ కొల్లూరు మల్లేషా బీరకాయల మల్లేషా ఆలేటి శీను గిరబోయిన సుధాకర్ గోపి తదితరులు పాల్గొన్నారు.

## 18న జరిగే తెలంగాణ బంద్‌ను విజయవంతం చేయాలి

- తుర్కపల్లి మండల అధ్యక్షుడు ఎరుకల వెంకటేష్ గౌడ్




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 15:** బీసీల కు 42 శాతం రిజర్వేషన్ సాధనకు మద్దతుగా తేదీ:18-10- 2025 శనివారం రోజున(బీసీ జేఏసీ) ఆధ్వర్యంలో జరగబోయే "తెలంగాణ బంద్"ను విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం తుర్కపల్లి మండల అధ్యక్షుడు ఎరుకల వెంకటేష్ గౌడ్ పిలుపు నిచ్చారు. అక్టోబరు18 న బంద్ను నిర్వహించే,కార్యాచరణ కోసం బుధవారం రోజు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని హైదరాబాద్ చౌరస్తా"రిటైర్డ్ ఎంప్లాయిస్ భవన్"లో బీసీ సంక్షేమ సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అన్ని బీసీ కుల సంఘాల నాయకులతో వివిధ రాజకీయ పార్టీల,బీసీ నాయకులు బీసీ ఉద్యోగులు,బీసీ విద్యార్థుల,బీసీ కుల సంఘాలు వివిధ బీసీ కుల సంఘాల నాయకులందరూ పెద్ద ఎత్తున హాజరై 18న జరగబోయే తెలంగాణ బంద్ ను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## లింగసమానత్వం సంక్షేమంపై ప్రజలకు అవగాహన




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 15:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం)మండలం తిమ్మాపురం గ్రామంలో బాస్కో సేవా సమితి మరియు మంచి పరిసరాల విద్యాభివృద్ధి సంస్థ నీడ్స్ఆధ్వర్యంలో లింగ సమానత్వం సంక్షేమ పథకాలపై బుధవారం రోజున గ్రామ ప్రజలకు పురుషులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. తెలంగాణ కోఆర్డినేటర్ ఆర్కల శిరీష మరియు నీడ్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు కానుగంటి శ్రీశైలం మాట్లాడుతూ లింగ సమానత్వం సాధించడానికి గ్రామ ప్రజలు పెద్దల పాత్ర కీలకం ఈ సమానత్వాన్ని సాధించడానికి ప్రజలు విద్య ఆర్థిక స్వేచ్ఛ సమాన అవకాశాలు పొందేలా చూడాలి అని అన్నారు. విద్య మరియు ఆరోగ్య రంగాలలో సమాన అవకాశాలు కల్పించడంతోపాటు బాల్య వివాహాలు గృహింస సామాజిక సమస్యలకు సహాయపడుతున్నారని ఇంటి పనులలో స్త్రీలతో పురుషులు సమానంగా బాధ్యతలు పంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కోఆర్డినేటర్ అర్కల శిరీష,నీడ్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు కానుకంటి శ్రీశైలం,గ్రామ పంచాయతీ కార్యదర్శి సిహెచ్ జనరంజన్,కౌకుంట్ల మధుసూదన్ రెడ్డి,గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 15:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని మార్కెట్ యార్డులో ఎఫ్పిఓ ఆధ్వర్యంలో ధాన్యం కోనుగులు కేంద్రాన్ని ప్రారంభించిన రాష్ట్ర రోడ్లు భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య,ఆలేరు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి




## దివీస్ ఆధ్వర్యంలో రూ.70 లక్షల విలువైన బుక్స్, బ్యాగుల పంపిణి




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 15:** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్న 60 ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలల విద్యార్థులకు మంగళవారం చౌటుప్పల్ ఉన్నత పాఠశాలలో దివిస్ పరిశ్రమ యాజమాన్యం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రూ. 70.18 లక్షల విలువైన నోట్ బుక్స్, బ్యాగులను మున్సిపల్ కమిషనర్ గుత్తా వెంకట్ రామ్ రెడ్డి, ఎంఈఓ గురువారావుతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలల్లో సమస్యల పరిష్కారం కోసం, విద్య అభివృద్ధి కోసం దివీస్ పరిశ్రమ యాజమాన్యం చేస్తున్న కృషి అభినందనీయం అన్నారు. విద్యార్థులు పట్టుదలతో చదివి తమ లక్ష్యాన్ని చేరుకోవాలని, పాఠశాలలకు, తమ కుటుంబాలకు మంచి పేరు తీసుకురావాలని వారు తెలిపారు. కాగా పలువురు ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వం పౌష్టిక ఆహారమును సక్రమంగా అందివ్వడం లేదని, దివిస్ యాజమాన్యం గతంలో విద్యార్థులకు పంపిణీ చేసిన విధంగా హార్లిక్స్ లు కూడా అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాలలు, మోడల్ స్కూల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, దివిస్ లైజాన్ ఆఫీసర్ బి కిషోర్ కుమార్, బి గోపి, ఎస్ సాయి కృష్ణ, జి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## రైతులకు అందుబాటులో వెటర్నటీ డిపార్ట్మెంట్ ఉండాలి: ప్రభుత్వ విప్





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 15:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం చోల్లేరు గ్రామంలో ఉచిత గాలి కుంటు టీకా కార్యక్రమం నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీకా కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఈ కార్యక్రమానికి వచ్చిన రైతుల యొక్క పశువుల కోసం మెడిసిన్ అందజేసి సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రైతులకు వ్యవసాయానికి వెన్నుమూకలుగా ఉండేవి పశువులు వాటిని సంరక్షించడం మన బాధ్యత అన్నారు. రాష్ట్ర పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత గాలి కుంటు వ్యాధి టికాను రైతులందరూ తమ పశువులకు ఉపయోగించుకోవలన్నారు. మన ప్రాంత రైతులు వ్యవసాయంతో పాటు డైరీ మీద కూడా ఎక్కువ ఆధారపడుతున్నారని అన్నారు. వెంటర్నేటి డిపార్ట్మెంట్ వారు రైతులకు అందుబాటులో ఉండి వారికి అవగాహన కల్పించాలన్నారు.

## రంగనాయక సాగర్ మల్లన్న సాగర్ రిజర్వాయర్లను సందర్శించిన మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యేలు





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 15:** రంగనాయక సాగర్,మల్లన్న సాగర్ రిజర్వాయర్‌లను సందర్శించి,రంగనాయక సాగర్ పరిసర అభివృద్ధినీ చూసి సంబరపడ్డ మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బూడిద బిక్షమయ్య గౌడ్,డా.గాదరి కిశోర్ కుమార్,ఆర్.రవీంద్ర కుమార్,పైళ్ల శేఖర్ రెడ్డి,మాజీ కార్పొరేషన్ చైర్మన్లు గ్యాదరి బాలమల్లు, మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, హుజూర్నగర్ ఇన్చార్జి ఒంటెద్దు నర్సింహ రెడ్డి,బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర రెడ్డి,నేవూరి ధర్మేందర్ రెడ్డి,పల్లా ప్రవీణ్ రెడ్డి,వల్లమల్ల కృష్ణ మరియు స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీల 42% రిజర్వేషన్లపై హైకోర్టు ఇచ్చిన స్టేను రద్దు చేయాలి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 15:** బీసీ రిజర్వేషన్లపై కేంద్రం ప్రభుత్వం మొండి వైఖరిని విడనాడి 42 శాతం రిజర్వేషన్లు అమలు పరచాలని ఆత్మకూరు (ఎం)మండల సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం రోజు ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో ఎంఆర్ఐ వెంకటేశ్వర్లుకి వినతిపత్రం ఇచ్చి నారు. ఈ సందర్భంగా సిపిఐజిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు,మండల కార్యదర్శి మారుపాక వెంకటేష్ సంయుక్తంగా మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చి దాన్ని అమలుపరచడానికి ప్రయత్నం చేస్తుంటే,కేంద్ర ప్రభుత్వం ఆపడానికి ప్రయత్నం చేస్తూ, గవర్నర్ వద్ద ఉన్న బిసి బిల్లు పాస్ అవ్వకుండా చేసి,ఇప్పుడు హైకోర్టులో స్టే విధించినా బిజేపి ఎలాంటి ఉలుకుపలుకు లేకుండా బీసిలకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని,బీసీల నోటికాడి ముద్దని లాక్కోవడానికి ప్రయత్నం చేస్తున్నారని మరి బీసీలకు రిజర్వేషన్ల విషయంలో కేంద్ర ప్రభుత్వం సంవత్సరాలు గడుస్తున్నా కొలిక్కి రాకుండా, మొండి వైఖరి ప్రదర్శిస్తూ ఉన్నదని, తక్షణమే బిసి రిజర్వేషన్ బిల్లును ఆమోదించాలని లేని పక్షంలో అన్ని బీసీ సంఘాలను ఏకం చేసి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని అన్నారు. సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు జక్క దయాకర్ రెడ్డి,సోలిపురం లింగారెడ్డి,గుర్రం రాజమణి, మారుపాక అంజయ్య,మండల సిపిఐ నాయకులు మజ్జిగ నరసయ్య,సోమనబోయిన నరసింహ,దుర్గపతి నరసయ్య, అంబోజు రాములు,కొమ్ము కిష్టయ్య,సుల్తాన్ పురుషోత్తం, కంబాలపల్లి కిష్టయ్య,మరిపెల్లి రాములు,భాష బోయిన చంద్రయ్య,సుల్తాన్ ధనలక్ష్మి, సుదగాని ఆగయ్య, గోపన పోయిన గోపాల్,దంతూరి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## పోషణ మాసం కార్యక్రమంలో పాల్గొన్న తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 15:** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూర్ మండల కేంద్రంలో ఐసీడీఎస్ వారి ఆధ్వర్యంలో బుధవారం రోజున నిర్వహించిన పోషణ మాసం సరైన పోషణతో ఆరోగ్యవంతమైన మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా విచ్చేసి శ్రీమంతం మరియు అన్న ప్రసన్న కార్యక్రమంలో పాల్గొన్న తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సిబ్బంది, పాల్గొన్నారు.

## అబ్దుల్ కలాం ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలి

- ప్రపంచ విద్యార్థుల దినోత్సవం





**తొలి అక్షరం/నర్సింహులపేట అక్టోబర్ 15:** నర్సింహులపేట మండలం లోని పడమటి గూడెం గ్రామంలోని ఎంపీయుపిఎస్ పాఠశాలలో ప్రపంచ విద్యార్థుల దినోత్సవంను బుధవారం ప్రధానోపాధ్యాయులు ఎర్ర పూర్ణచందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఇ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంఈఓ రామ్మోహన్ రావు హాజరయ్యారు. ప్రధానోపాధ్యాయుడు పూర్ణచందర్ ఆర్థిక సహకారంతో టై,బెల్టులు,ఐడి కార్డ్స్ అందజేశారు. బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడు తూ డాక్టర్.అబ్దుల్ కలాం జయంతిని ప్రపంచ విద్యార్థుల దినోత్సవంగా జరుపుకోవడం మన అందరికీ గర్వకారణం అన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్,శేఖర్, మురళి,వెంకన్న,తిరుపతయ్య,సీ ఆర్పీ రవి పాల్గొన్నారు.

## పత్తి పంటను పరిశీలించిన వ్యవసాయ అధికారులు



**తొలి అక్షరం/దంతాలపల్లి అక్టోబర్ 15:** మండలంలోని లక్ష్మీపురం రేపుని గ్రామాల్లో బుధవారం పత్తి పంటలను వ్యవసాయ అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి వాహిని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో చేపడుతున్న కిసాన్ కెపాసి యాప్ ద్వారా రైతులు సులభంగా తమ పత్తిని విక్రయం చేసుకోవచ్చన్నారు. మండలంలోని రైతులందరూ కూడా ఈ యాప్ ద్వారా తమ పత్తి పంటను సమీప కొనుగోలు కేంద్రానికి తరలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ లు దీక్షిత్ కుమార్ ఉదయ్ కిరణ్ శిరీష తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటా ఉపాధి హామీ పనులపై సర్వే



**తొలి అక్షరం/దంతాలపల్లి అక్టోబర్ 15:** మండలంలోని 17 గ్రామపంచాయతీలలో బుధవారం నుంచి సామాజికత నికిలో భాగంగా ఇంటింటా జాతీయ ఉపాధి హామీపై సర్వే నిర్వహిస్తున్నారుఎంపీవో మహమ్మద్ అప్సర పాషా మాట్లాడుతూ 16 నుంచి 22 వరకు వివిధ గ్రామ పంచాయతీలో గ్రామసభ ఏర్పాటు చేస్తామన్నారు 23న మండల పరిషత్ కార్యాలయంలో ఈజిఎస్ పై ఓపెన్ ఫోరం ఏర్పాటు చేస్తామన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**- ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 15:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం కొల్లూరు, మందనపల్లి గ్రామంలో పిఎసిఎస్, ఎఫ్పీఓ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రారంభించారు. ఆ తర్వాత ఆలేరు మండలం మందనపల్లి గ్రామంలో ఏదుల గౌరమ్మ,కృష్ణమూర్తి, రాజానగరంలో సంపత్ సత్యవతి, భద్రం రాజు లబ్దిదారుల ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇచ్చిన మాట ప్రకారం యాట పొట్టేలు, పట్టుబట్టలను లబ్ధిదారులకు బహుమతిగా అందజేశారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి

**తొలి అక్షరం/దంతాలపల్లి అక్టోబర్ 15 :** మండలంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని మండలంలోని ఆదర్శ రైతులు అధికారులను కోరుతున్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ గత యాసంగిలో రాష్ట్ర ప్రభుత్వము రైతులకు ఇచ్చే బోనస్సు వెంటనే విడుదల చేసి ఖరీఫ్లో సాగుచేసిన పంటలను కొనుగోలు చేసి రైతాంగానికి ఆదుకోవాలని మండలంలోని ఆదర్శ రైతులు అభిప్రాయపడ్డారు. మండలంలోని ప్రతి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతులను ఆదుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో రైతులు వెంకన్న బద్రు శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ యార్డులో మొక్క జొన్నల కొనుగోలు కేంద్రము ఏర్పాటుకు చర్యలు

**• షాద్ నగర్ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ మహ్మద్ అలీఖాన్**



**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 15:** మార్కెట్ యార్డులో మొక్క జొన్నల కొనుగోలు కేంద్రము ఏర్పాటుకు మార్కెఫెడ్ డి.ఎంతో మాట్లాడిన మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ మహ్మద్ అలీఖాన్. ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2025 ప్రారంభమైనందున మార్కెట్ యార్డును సందర్శించి మార్కెట్నుకు వచ్చిన రైతులను ఉద్దేశించి మొక్క జొన్నలు పండించిన రైతులు తాము పండించిన మొక్క జొన్నలను తమ గ్రామాలలో దలారులకు తక్కువ ధరలకు అమ్ముకోకుండా త్వరలో షాద్ నగర్ మార్కెట్ యార్డులో మార్కెఫెడ్ ఆధ్వర్యంలో ప్రారంభము కాబోతున్న మార్ఫెడ్ మొక్క జొన్నకొనుగోలు కేంద్రములో మంచి నాణ్యత ప్రమాణాలు గలిగిన మొక్క జొన్నలను ప్రభుత్వ మద్దతు ధరకు రూ?2400 అమ్ముకోవలసిందిగా రైతులకు తెలియజేస్తు పత్రికా ప్రకటనను విడుదల చేయనైనది. ఇట్టి కార్యక్రమములో మార్కెట్ కమిటి డైరెక్టర్, టి.కరుణాకర్, మార్కెట్ కమిటి ప్రత్యేకశ్రేణి కార్యదర్శి ఎన్.శ్రీనివాస్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని మంత్రి ప్రభుత్వ విప్‌లకి వినతిపత్రం

**• అందచేసిన ఆలేరు మాజీ సర్పంచ్ చింతకింది మురళీ**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 15:** ఆలేరు మాజీ సర్పంచ్ చింతకింది మురళి నాయకత్వంలో బుధవారం రోజు చేనేత కళాకారుల సమస్యలపై రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని మరియు ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్యలను కలిసి చేనేత రుణ మాఫీ,అభయహస్తం సబ్సిడీ ?24000/-,నూతన జియో ట్యాగ్ నంబర్లు,జియోట్యాగ్ నంబరపై అదనంగా ఇద్దరు అనుబంధ కార్మికులకు అవకాశం గూర్చి, వితంతువులకు చేనేత పథకాలు వర్తింపచెయ్యాలి,నూలు వస్త్రాలపై 5%జిఎస్టీ రద్దు గురించి,ఇక్కత్ డిజైన్లలో ప్రింటెడ్ చీరలు అరికట్టుడు గురించి, చేనేత ఉత్పత్తులను ప్రభుత్వం కొనుగోలు చేయాలని,నూలు ఖరీదుపై 40%సబ్సిడీ పునరుద్దరణ గురించి,చేనేత కార్మికులకు హౌస్ కం వర్క్ షెడ్ మంజూరి చేయాలని వినతిపత్రం అందచేశారు.ఈ వినతిపత్రం గురించి గురువారం ఉన్న కేబినెట్ సమావేశంలో చర్చించి అమలు పరుస్తామని మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య హామీకూడా ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బీజని బాస్కర్, దూడల రాజశేఖర్,చేనేత నాయకులు చింతకింది రామానూజం,రాచర్ల నర్సింహులు,చింతకింది సిద్దులు, భోగ పుండరికం,అంకం మల్లేశం, అందె రాములు,చిట్టిమిళ్ల కృష్ణమూర్తి,పుట్ట చంద్రశేఖర్, మంగళపల్లి శ్రీనివాస్,ఎలగందుల యాదగిరి,రేగోటి వెంకటేష్,పెంట బాబు,బేతి లక్ష్మి నారాయణ, భోగ విష్ణుమూర్తి,కుందారం కృష్ణ, ఎలగందుల రాజు,చెన్నూరు నాగయ్య,ఎలగందుల కుమార్, బిర్రు సోమయ్య,అంకం ఉపేందర్, రేగోటి వెంకటేష్,బేతి సత్యనారాయణ,చింతకింది గిరిప్రసాద్,కుడికాల సత్యనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు అమలు అయ్యేటట్లు కేంద్ర ప్రభుత్వం చూడాలి

**• జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కల్లూరి మల్లేశం**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 15:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం బుధవారం రోజున స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో మండల కమిటీ సమావేశం జరిగింది.ఈ సమావేశమునకు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు అమల య్యేటట్లు,రాష్ట్ర ప్రభుత్వం చేసిన బిల్లును గవర్నర్ ఆమోదం తెలపకుండా,రాష్ట్ర పతికి పంపడం,రాష్ట్ర పతి దగ్గర పెండింగ్లో ఉండడం,పార్లమెంట్లో ఆమోదం తెలిపి రాజ్యాంగంలో 9 వ షెడ్యూల్లో చేర్చకుండా కేంద్ర బిజెపి ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటుంది అని అన్నారు.కేంద్ర బిజెపి ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్న బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా అఖిల పక్షాలను కలుపుకొని కేంద్ర ప్రభుత్వంపై రిజర్వేషన్లు అమలు అయ్యేటట్లు పోరాటం చేయాలాని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ఏంఎ ఇక్బాల్,మండల కార్యదర్శి దూపటి వెంకటేష్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు సూదగాని సత్య రాజయ్య, జూకంటి పౌలు,నల్లమాస తులసయ్య,పిక్క గణేష్,మండల కమిటీ సభ్యులు సంఘీ రాజు, చౌడబోయిన యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని షరతులు లేకుండా కొనుగోలు చేయాలి

**• బండ మధుకర్ రెడ్డి బిజెపి పార్టీ మండల అధ్యక్షులు రామన్నపేట**





**తొలి అక్షరం/రామన్నపేట అక్టోబర్ 15:** ఇటీవల అకాల వర్షాలకు మార్కెట్లలో తడిసిన ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా ప్రభుత్వమే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని అలాగే టార్పాలిన్లు,గన్ని బ్యాగులు రైతులకు అందుబాటులో ఉంచాలి అనిబిజెపి మండల అధ్యక్షులు బండ మధుకర్ రెడ్డి తెలిపినారు ఇటీవల మండల వ్యాప్తంగా కురిసిన అకాల వర్షానికి దుబ్బాక నుంచి కుంకుడు పాముల వరకు రామన్నపేట నుంచి లక్ష్మాపురం వరకు బోగారం నుంచి ఇంద్రపాలనగరం వరకు సిరిపురం నుంచి సర్నేని గూడెం వరకుకొమ్మాయిగూడెం నుంచి కక్కిరేణి వరకు వడ్లు తడిసి ముద్ద అయినాయి రైతులు దిక్కు తోచని స్థితిలో ఆరు నెలలు పండించిన పంట అకాల వర్షానికి నేలమట్టం కావడం మార్కెట్లో పోసిన వడ్లకు ప్రభుత్వం ఎలాంటి ముందస్తు చర్యలు తీసుకోకుండా రైతులకు కావలసిన సౌకర్యాలు కల్పించకుండా ఉండటం వలన ఇలాంటి నష్టం జరిగినది మారిన వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అధికారులు అవసరమైన మేరకు టార్పాలిన్లు, గన్నీ బ్యాగులు రైతులకు అందుబాటులో ఉంచి సహకరించాలని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు బండ మధుకర్ రెడ్డి సూచించారు.బుధవారం నాడు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ వాతావరణ పరిస్థితుల దృష్ట్యా అకాల వర్షాలతో ధాన్యం తడిసి రైతులు ఎక్కడా నష్టపోకుండా కొనుగోలు కేంద్రాల్లో నిర్వాహకులు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా కోరారు.

# మోహన్ దాస్ మరణం చాలా బాధాకరం

**• దైద రవీందర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి**



**తొలి అక్షరం/రామన్నపేట అక్టోబర్ 15:** నకిరేకల్ నియోజకవర్గ కేంద్రానికి చెందిన రిటైర్డ్ పశువుల గణాంక అధికారి వంటెపాక మోహన్ దేవదాస్ మరణించగా వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి అనంతరందామరచర్ల మండలం బోత్తలపాలెం గ్రామానికి చెందిన ఆకవరపు మైసయ్య మరణించగా వారి మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన దైద రవీందర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# అవినీతి కారోబార్‌ను విధుల్లోకి తీసుకోవద్దు

**• గతంలో అనేక అవినీతి ఆరోపణలు**

**• కాంగ్రెస్, బీఆర్ఎస్ కలసి ఎంపీడీవోకు ఫిర్యాదు చేసిన గ్రామస్తులు**



**తొలి అక్షరం/నర్సింహులపేట అక్టోబర్ 15:** అవినీతి కారోబార్ రామన్నబోయిన వెంకన్న మాకొద్దని గతంలో బినామీ ఇన్సూరెన్స్ లు, కార్యదర్శి సంతకాన్ని ఫోర్జరీ చేసిన ఘనుడని కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీడీవో రాధిక కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2022 సెప్టెంబర్ లో నర్సింహులపేట ఎస్బిఐ బ్రాంచ్ నందు నరసింహపురం బంజర గ్రామానికి చెందిన బినామీ ఇన్సూరెన్స్ లు చేయించి లక్షలు కాజేసారని ఆరోపించారు. అంతేకాకుండా పంచాయతీ కార్యదర్శి సంతకాన్ని ఫోర్జరీ చేసినట్లు వారు ఆరోపించారు. ఇదే అంశంపై వివిధ దినపత్రికలలో వార్తలు రావడంతో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయగా గత ఎంపీడీవో సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో కారోబార్ రామన్నబోయిన వెంకన్న పై గ్రామసభ నిర్వహించి గ్రామపంచాయతీ పాలకవర్గం ఏకగ్రీవ తీర్మానం చేసి విధుల నుంచి తొలగించారన్నారు. ఇవే కాకుండా గ్రామంలో అనేక అవినీతి ఆరోపణలు ఉన్నాయని ఇతని విధుల నుంచి తొలగించాకే మా గ్రామంలో ఎలాంటి సమస్యలు లేవని వాళ్ళు పేర్కొన్నారు. మళ్లీ తిరిగి విధుల్లో చేరేందుకు పార్టీల నాయకుల చుట్టూ తిరుగుతూ ప్రలోభ పెడుతున్నాడని వారు ఆరోపించారు. ఇంత అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్న కారోబార్ వెంకన్నను విధుల్లోకి తీసుకోవద్దని కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నీలం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు గంగరబోయిన శ్రీను, నీలం ధనుంజయ్య, గుగులోతు బాబురావు, బీఆర్ఎస్ నాయకులు, మాజీ ఉపసర్పంచ్ కట్లపాపారావు, కట్ల నర్సయ్య, బిఆర్ఎస్ సోషల్ మీడియా అధ్యక్షుడు మారపంగు వీరన్న, కాంగ్రెస్, మరియు బీఆర్ఎస్ పార్టీలకు చెందిన నాయకులు పడిశాల పరిషయ్య, గుగులోతు రవీందర్, పాపా నాయక్, కట్ల నవీన్, కట్ల రవి, సుమారు గ్రామానికి చెందిన 20 మంది గ్రామస్తులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి ఘన స్వాగతం పలికిన భువనగిరి కాంగ్రెస్ పార్టీ నాయకులు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 15:** తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాల మరియు సినీ ఆటోగ్రాఫి శాఖా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి తల్లి దశదినకర్మ కార్యక్రమానికి వెళ్తూ మార్గమధ్యంలో భువనగిరి పట్టణ బైపాస్ రోడ్డు బ్లూ ఫ్లాక్స్ హోటల్లో భువనగిరి పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘన స్వాగతం పలకడం జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం గత పది సంవత్సరాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులపై అనేక అక్రమ కేసులు నమోదు చేసినప్పటికీ కూడా కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పనిచేసిన కార్యకర్తలకు స్థానిక సంస్థ ఎన్నికలలో సరైన గుర్తింపు ఇవ్వడంతో పాటు సర్పంచులు ఎంపీటీసీలు జడ్పిటిసిలు కౌన్సిలర్లు లాగా గెలిపిస్తామని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేనప్పుడు కాంగ్రెస్ పార్టీ కోసం గ్రామస్థాయిలో మండల స్థాయిలో జిల్లా స్థాయిలో పట్టణం స్థాయిలో పార్టీ కోసం కష్టపడ్డ కాంగ్రెస్ కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీలో సముచిత స్థానం సమచిత పదవులు కల్పిస్తామని అన్నారు.పలు సమస్యలపై కార్యకర్తలు మంత్రి దృష్టికి తీసుకువెళ్లిన వెంటనే సంబంధిత అధికారులకు వెంటనే ఫోన్లు చేసి సమస్యలు పరిష్కరించాలని చెప్పడం జరిగింది.అలాగే పలు సమస్యలపై లెటర్లు కూడా వ్రాయడం జరిగింది.ఇలాంటి సమస్యలున్న కార్యకర్తల కోసం మా ఇంటి డోర్లు ఎల్లప్పుడూ తెరిసి ఉంటాయని ఎప్పుడైనా ఏ సమయంలో అయినా మా ఇంటికి రావొచ్చని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అబ్జర్వర్ పోత్నక్ ప్రమోద్ కుమార్,జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవేస్ చిస్తి,మాజీ మున్సిపల్ చైర్మన్లు బర్రె జహంగీర్,పోతాంశెట్టి వెంకటేశ్వర్లు,కౌన్సిలర్లు పడిగెల ప్రదీప్,ఈరపాక నరసింహ,పిట్టల బాలరాజ్,ఇలియాస్,దాసరి మధు,దేవరకొండ నరసింహ చారి, మజర్,శిగ నరేష్ గౌడ్,జువ్వగాని శ్రీధర్,బింగి నరేష్,దేవరకొండ నరసింహ చారి,చందుపట్ల గ్రామ శాఖ అధ్యక్షులు వెంకటేష్,శ్రవణ్ రెడ్డి,బర్రె నరేష్,పొట్ట శివ,సాల్వేరు ఉపేందర్,కాకునూరి మహేందర్, పిట్టల బాలరాజ్,మంచుకంటి కృష్ణమూర్తి,పల్లెర యాదగిరి, మహేందర్,ప్రభాకర్,సాయి, నరేందర్,తదితరులు పాల్గొన్నారు.

# సేవా తరుణి ఆధ్వర్యంలో పుస్తకాల పంపిణీ



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) అక్టోబర్ 15:** లయన్ క్లబ్ ఆఫ్ తొర్రూరు సేవా తరుణి అధ్యక్షురాలు లయన్ తుమ్మూరు శ్రీదేవి రెడ్డి ఆధ్వర్యంలో తొర్రూరు డివిజన్ కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఉపాధ్యాయురాలు లయన్స్ క్లబ్ సభ్యురాలు రేణుక రెడ్డి కోరిక మేరకు విద్యార్థిని,విద్యార్థులకు బుధవారం 22 ఎన్ఎంఎంఎస్ పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం యాక స్వామి మాట్లాడుతూ ఈ బుక్స్ పిల్లలకు చాలా ఉపయోగకరమని, ఆ బుక్స్ ని పూర్తిగా చదవడం వల్ల ప్రభుత్వ కళాశాలలో సీటు సంపాదించుకోవచ్చని,ప్లస్ టు వరకు పూర్తి విద్యను అభ్యసించే అవకాశం, మరియు ప్రతి సంవత్సరం 12 వేల రూపాయలను విద్యార్థికి ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు.పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేసిన సేవా తరుణి సభ్యులను ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎంఎంఎస్ ఇంచార్జ్ టి.కుమారస్వామి, క్లబ్ సెక్రటరీ లయన్ కూన పద్మావతి, లయన్ రేణుకా రెడ్డి,లయన్ ఉమా రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## మాడుగులపల్లి మండల కేంద్రం గల గ్రామపంచాయతీ కార్యాలయం నందు పోషణ మాసం కార్యక్రమం..

**● ముఖ్యఅతిథిగా హాజరైన సిడిపివో చంద్రకళ**



**తొలి అక్షరం/మాడుగులపల్లి/అక్టోబర్ 15:** దామరచర్ల ప్రాజెక్టు పరిధిలోగల మాడుగులపల్లి మండలంలో గల గ్రామపంచాయితీ కార్యాలయం నందు పోషణ మాసం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిడిపిఓ చంద్రకళ ముఖ్యఅతిథిగా హాజరైనారు కార్యక్రమాన్ని ఉద్దేశించి కిషోర బాలికలకు పోషకాహారము మిల్లెట్స్ చిరుధాన్యాలు, పప్పులు, పాలు, పండ్లు , మునగాకు, గోంగూర ,బచ్చలకూర, తోటకూర, క్యారెట్లు బీట్రూట్లు, పల్లీలు, బెల్లం, నువ్వులు, ఖర్జూర, గుడ్లు, మాంసాహారం ,చేపలు తీసుకోవాలని పోషకాల స్టాల్ ఏర్పాటు చేసి చెప్పడం జరిగింది. పరిసరాల పరిశుభ్రత ,వ్యక్తిగత పరిశుభ్రత, విద్య వల్ల కలిగే లాభాలు, బాల్య వివాహాలు వల్ల కలిగే నష్టాలు, డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలు, చక్కెర, నూనెలు, ఉప్పు ఎక్కువ తీసుకోకూడదని పిల్లలకు తెలియజేసినారు . ఐ సి పి ఎస్ రమణి బాలల పరిరక్షణ కమిటీ గురించి తెలియచేశారు తదుపరి సామూహిక శ్రీమంతాలు , అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించి ప్రతిజ్ఞ చేయించడం జరిగింది .ఈ కార్యక్రమంలో ఎంఈఓ వెంకటమ్మ , ఎమ్మార్వో సరోజని పావని ,డీటీ సైదులు ఏపీఓ శ్రీనివాస్ రెడ్డి , ఐసిడిఎస్ సూపర్వైజర్స్ లక్ష్మి,పరిమి రజని, జే నాగమణి, ఐసీపీఎస్ రమణి,ఆశ్రిత ఎన్జీవో కవిత హెల్త్ సూపర్వైజర్ సభస్త్రిన, ఏఎన్ఎం స్లివ నక్షత్ర, కవిత మండలంలోని అంగన్వాడీ టీచర్స్ , ఆశలు,కిషోర్ బాలికలు పాల్గొన్నారు.

## మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం 94వ జయంతి వేడుకలు

**● న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ ఆధ్వర్యంలో నివాళులు**



**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 15:** భారత మాజీ రాష్ట్రపతి, గొప్ప శాస్త్రవేత్త డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం 94వ జయంతి వేడుకలను రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌లోని సత్యనారాయణ స్వామి దేవాలయం వద్ద న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ?నంది అవార్డు గ్రహీత, మాస్టర్ అహ్మద్ ఖాన్ (బ్రూస్ లీ) పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ?మాస్టర్ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ.. అబ్దుల్ కలాం ఆశయాలను, అడుగుజాడలను ప్రతి విద్యార్థి అనుసరించాలని పిలుపునిచ్చారు. విద్యార్థి దశ నుంచి ఎన్నో కష్టాలను ఓర్చి, ఒక శాస్త్రవేత్తగా, భారతదేశ ప్రథమ పౌరునిగా ఎన్నో బాధ్యతలు నిర్వహించి, దేశానికి గొప్ప వన్నె తెచ్చిన మహనీయుడు కలాం అని కొనియాడారు. ప్రతి ఒక్కరూ మన దేశం పట్ల గౌరవం కలిగి ఉండాలని విద్యార్థులకు సూచించారు. ?ఈ కార్యక్రమంలో అకాడమీ విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల బాధలు అడిగి తెలుసుకున్న నకిరేకల్ ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య







**తొలి అక్షరం/రామన్నపేట అక్టోబర్ 15:** రామన్నపేట మండల కేంద్రంలోనీ పిఎసిఎస్ సెంటర్ లో తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కాంగ్రెస్ ప్రభుత్వపు నిర్లక్ష్య ధోరణి వలన పండించిన పంట కొనుగోలు చేయక నష్టపోయిన రైతులను ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి కారణంగానే రైతులు తీవ్రంగా నష్టపోయారు.జిల్లాలో ఇద్దరు మంత్రులు ఉన్నా రైతులకు కావాల్సిన కనీస సదుపాయాలు ఏర్పాటు చేయాలని స్థితిలో ఉన్నారు.ముఖ్యమంత్రికి రాజకీయాలు తప్ప రైతుల బాధలు పట్టించుకునే పరిస్థితిలో లేడు.కేసీఆర్ హయంలో సీజన్ మొదలయ్యేకంటే ముందే కావలసిన వనరులు సమకూర్చేవాళ్ళం.అధికారులు, మిల్లర్లతో సమావేశాలు ఏర్పాటు చేసి కొనుగోలులో లోపాలు లేకుండా చూసేవాళ్ళం.కాంగ్రెస్ ప్రభుత్వంలో మద్దతు ధర ఇవ్వకుండా రైతులను నష్టపోయేలా చేస్తున్నారు.కాంగ్రెస్ నాయకుల కమీషన్ల పేరుతో మిల్లర్లు రైతుల నుండి దోచుకుంటున్నారు...కాంగ్రెస్ నాయకులు దళారులతో చేతులు కలిపి రైతుల నుండి దారుణంగా దోచుకుతింటున్నారు...ఎమ్మెల్యేలు, మంత్రులకు ముడుపులు ముడితే చాలు అన్నచందంగా ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వ తీరు...ప్రభుత్వం 2300 మద్దతు ధర ఇస్తే మిల్లర్లు మాత్రం రైతులకు 1500 ఇస్తున్నా మిల్లర్లను ఎందుకు ప్రభుత్వం హెచ్చరించడం లేదు...?రేవంత్ రెడ్డి హయాంలో వ్యవసాయం దండగ అనే పరిస్థితి రాష్ట్రంలో దాపురించింది...కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులను నట్టేట ముంచారు...కాంగ్రెస్ ప్రభుత్వం షరతులు లేకుండా రైతు పండించిన మొత్తం ధాన్యాన్ని కొనుగోలు చెయ్యాలి...కాంగ్రెస్ నాయకులు ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని ధాన్యాన్ని కొనుగోలు చేయాలి..కమీషన్లు, దోచుకుతినడం తప్పా కాంగ్రెస్ నాయకులు ఇంకో సోయి లేదు.గ్రామాల్లో మౌలిక సదుపాయాలు లేక అభివృద్ధి కుంటునపడింది అని తెలిపినారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పోషబోయిన మల్లేశం మాజీ ఎంపీపీ నీల దయాకర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ బందెల రాములు మాజీ ఎంపీటీసీలు సాల్వేరు అశోక్ వేమవరం సుధీర్ బాబు గొరిగి నరసింహ జిల్లా నాయకులు ఎస్కే చాంద్ సార్ బద్దుల .రమేష్ పట్టణ కార్యదర్శి జాడ సంతోష్ నాయకులు మిరియాల మల్లేష్ బొడ్డు అల్లయ్య లవణం రాముల దండగుల సమ్మయ్య ఎండి ఆజాజ్ సోషల్ మీడియా అధ్యక్షులు ఆవుల శ్రీధర్ ఇంద్రపాలనగరం టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు గర్దాసు విక్రమ్ రాస వెంకటేశ్వర్లు బుర్ర శ్రీశైలం లవణం ఉపేందర్ ఎండి మోసబ్ నల్ల సైదులు ఎండి అంజద్ వంగాల బాబు గట్టు నరేష్ గణేష్ కలీం లింగయ్య యాదయ్య తదితరులు పాల్గొన్నారు

## కూరెళ్ళ నుండి రాఘవపురం వెళ్లే కల్వర్టును హై లెవెల్ బ్రిడ్జ్‌గా మార్చాలి

**● డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్**




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 15:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కూరెళ్ళ నుండి రాఘవపురం, నర్సాపురం వెళ్లే ప్రధాన రహదారి కల్వర్టును హైలెవెల్ బ్రిడ్జిగా మార్చాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ డిమాండ్ చేశారు.బుధవారం కూరెళ్ల గ్రామంలో ఉన్న కల్వర్టును డివైఎఫ్ఐ మరియు ఇతర ప్రజా సంఘాలతో పరిశీలన చేసి అనంతరం వారు మాట్లాడుతూ ప్రధానంగా కూరెళ్ల గ్రామం నుండి రాఘవాపురం నర్సాపురం గ్రామాలకు వెళ్లడానికి ప్రధాన రహదారిగా కల్వర్టు ఉన్నది.కానీ చిన్నపాటి వర్షానికి కల్వర్టు మొత్తం గుంతల మయంగా మారి పైనుండి వర్షపు నీరు,మొగుళ్ళ చెరువు,ఎల్లమ్మ చెరువు నీరు, కాలువ నీరు పోవడం మూలంగా కల్వర్టు మొత్తం ధ్వంసం అయ్యి అనేక ప్రమాదాలకు కారణమయ్యింది.రాఘవపురం నరసాపురం గ్రామాల నుండి విద్యార్థులు ప్రజలు వ్యాపారస్తులు ఎడ్లవారిగూడెం మరియు పరిసర ప్రాంత రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని వారు అన్నారు. మొన్న కురిసిన వర్షానికి రెండు రోజులు రాకపోకలకు ఇబ్బంది జరిగింది.అదేవిధంగా విద్యార్థులు పాఠశాలలకు చదువులకు దూరమై రైతులు పంట పొలాలకు దూరమై జీవాలు రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో స్థానిక శాసనసభ్యులు హామీ ఇచ్చిన ఇప్పటివరకు ఇచ్చిన హామీని నెరవేర్చిన దాఖలాలు లేవని వారన్నారు.స్థానిక శాసనసభ్యులు పరిశీలనకే పరిమితమయ్యారు తప్ప ప్రత్యామ్నాయ పనుల కోసం ఎలాంటి శ్రద్ధ చూపలేదని వారు అన్నారు.వెంటనే కూరెళ్ళ నుండి నర్సాపురం,రాఘవపురం కల్వర్టును హైలైవెల్ బ్రిడ్జిగా మార్చి రైతుల విద్యార్థుల ప్రజల ఇబ్బందులు తీర్చాలని వారు డిమాండ్ చేశారు.వీరితోపాటు సిపిఎం మండల కార్యదర్శి వేముల బిక్షం,సీనియర్ నాయకులు భాషాబోయిన రాములు,బండా బీరయ్య, నాయకులు గడ్డం నాగేష్,ఏళ్లంకి స్వామి,వెంకటయ్య,బండ శివయ్య,నిమ్మల సత్తయ్య, మహేష్,మేకల పాండు, తదితరులు పాల్గొన్నారు.

## ఐద్వా 14వ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

**● జిల్లా సహాయ కార్యదర్శి పాదూరి గోవర్ధన**



**తొలి అక్షరం/మిర్యాలగూడ/అక్టోబర్ 15:** జనవరి 25 26 27 28 తేదీలలో హైదరాబాదులో మొదటిసారిగా జరగబోయే 14వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని బుధవారం మిర్యాలగూడ భాగ్యనగర్ కాలనీలో ఇంటింటికి ప్రచారం చేస్తూ కరపత్రం ఇవ్వడం జరిగింది మిర్యాలగూడ ఐద్వా 2 టౌన్ కార్యదర్శి . జిల్లా సహాయ కార్యదర్శి పాదూరు గోవర్ధన మాట్లాడుతూ ఈ మహాసభకు దేశ నలుమూలల నుండి సుమారు 1000 మంది మహిళా ప్రతినిధులు ఈ మహాసభకు హాజరు అవుతారని ఈ మహాసభలలో చట్టసభలలో మహిళా రిజర్వేషన్ బిల్లు కోసం మహిళలు చేస్తున్న సుదీర్ఘకాల పోరాటం కేవలం రాజకీయ అధికారములో సమాన భాగం కోసం నిర్వహిస్తున్న ఉద్యమం మాత్రమే కాదు స్త్రీల పట్ల సామాజికంగా నూ సంస్కృతికంగానూ ఉన్న మోసపూరిత భావజాలానికి ఇది సవాల్ సమాజంలో సగభాగంగా ఉన్న మహిళల ఓట్ల కోసం కేంద్ర ప్రభుత్వం చట్టం చేసినప్పటికీ వెంటనే అమల్లోకి తేకుండా జనగణన నియోజకవర్గాల పునర్విభజన అనే పేరుతో తీవ్ర కాలయాపన కు పూనుకుంటూ మహిళలను మభ్యపెడుతుంది మహిళలు దీనిని గమనించి అప్రమత్తతతో అమలు కోసం ఉద్యమిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకు రాళ్లు హలీమా సైదమ్మ చాందిని విజయలక్ష్మి కృషి తునిస పాల్గొనడం జరిగింది

## బీసీ రిజర్వేషన్లు అడ్డుకుంటున్న బిజెపిని గ్రామీణ స్థాయిలో ప్రజలు తిప్పికొట్టాలి

**● రాజకీయ నాటకీయ పరిణామాలు అన్నిటికి బిజెపియే కారణం**

**● సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్**




**తొలి అక్షరం/రామన్నపేట అక్టోబర్ 15:** బీసీ రిజర్వేషన్లను అమలు కాకుండా కుట్ర చేస్తున్న బిజెపి అవకాశవాద వైఖరిని గ్రామీణ స్థాయిలో ప్రజలు తిప్పి కొట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ పిలుపునిచ్చారు. స్థానిక సిపిఎం మండల కార్యాలయంలో జరిగిన మండల కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం చేసి రాష్ట్ర గవర్నర్, రాష్ట్రపతికి పంపి నెలలు గడుస్తున్న వాటిని ఆమోదించకుండా ఉద్దేశ పూర్వకంగా ఆలస్యం చేస్తూ ఎన్నికలను గందరగోళపరుస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో అన్ని రాజకీయ పార్టీలు ఆమోదం తెలిపినా గవర్నర్ ఎందుకు సంతకం పెట్టలేదో రాష్ట్ర ప్రజలకు జవాబు చెప్పాలని అన్నారు. గవర్నర్లు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపికి ఏజెంట్లుగా పనిచేస్తున్నారని విమర్శించారు. బిజెపి గత కాలం నుండి రిజర్వేషన్లకు, రాజ్యాంగ విలువలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తుందని అన్నారు. రాష్ట్రంలో జరిగే రాజకీయ నాటకీయ పరిణామాలకు బిజెపిని కారణమని రాష్ట్ర ముఖ్యమంత్రి అఖిలపక్ష పార్టీలను ఢిల్లీకి తీసుకెళ్లి బిజెపి ప్రభుత్వంపై పోరాటం చేయాలని అన్నారు. వెంటనే 42 శాతం రిజర్వేషన్లతో స్థానిక ఎన్నికలు జరిపి గ్రామాల్లో నెలకొన్న మౌలిక సమస్యలను పరిష్కారం చేయాలని లేని పక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో ఢిల్లీ స్థాయిలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా సీనియర్ నాయకులు మేక అశోక్ రెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి, జిల్లా కమిటీ సభ్యులు బలుగూరి అంజయ్య, మండల కార్యదర్శి వరద సభ్యులు కూరెళ్ళ నరసింహ చారి, బోయిని ఆనంద్, మండల కమిటీ సభ్యులు గన్నెబోయిన విజయభాస్కర్ భావనలపల్లి బాలరాజు నాగటి ఉపేందర్ గొరిగెసోములు గాదె నరేందర్ తొలుపునూరి శ్రీనివాస్, వేముల సైదులు, ఎండి రషీద్, మేడి గణేష్,డివైఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు శానకొండ రాము, మెట్టు శ్రవణ్ కుమార్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు గంటెపాక శివ కుమార్, శాఖ కార్యదర్శులు మునికుంట్ల లెనిన్, శానగొండ వెంకటేశ్వర్లు, తాళ్లపల్లి జితేందర్, కునూరు మల్లేశం,గుండాల ప్రసాద్, బొడిగె వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## త్రిపురారం మండల (జీ పి వో) గ్రామ పాలన అధికారుల నూతన సంఘం ఎన్నిక

**- అధ్యక్షులుగా వలం పట్ల పోషయ్య, ప్రధాన కార్యదర్శిగా మట్టపల్లి గురువయ్య**



**తొలి అక్షరం/మిర్యాలగూడ/అక్టోబర్ 15:** త్రిపురారం మండలం గ్రామ పాలన నూతన సంఘం నూతన కార్యవర్గ ఎన్నిక బుధవారం తాసిల్దార్ కార్యాలయంలో నిర్వహించారు దుగ్గెపల్లి పల్లి గ్రామ పాలన అధికారి వల్లంపట్ల పోషయ్య అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నిక కాబడ్డారు ప్రధాన కార్యదర్శిగా మట్టపల్లి గురవయ్య ఉపాధ్యక్షులుగా పల్ల ప్రవీణ్ కోశాధికారిగా బానోత్ రవీందర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తాసిల్దార్ గాజుల ప్రమీల తెలిపారు కార్యక్రమంలో ఆర్ ఐ గుండబోయిన సైదులు, సీనియర్ అసిస్టెంట్ కల్పన, సిబ్బంది అవిరేండ్ల సైదులు,చిలుకల సైదులు యాదవ్, పగడాల సైదులు, అంతటినరసింహారావు, లక్ష్మల లింగమ్మ,పాల్గొన్నారు

## చట్టాన్ని అలసత్వం వహిస్తే శిక్షకు గురవుతారు...

**- పట్టణ ఎస్హెచ్ఓ గట్ల మహేందర్ రెడ్డి**




**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో అక్టోబర్ 15:** చట్టాన్ని అలసత్వం చేస్తే శిక్షకు గురికాక తప్పదని పట్టణ స్టేషన్ హౌస్ ఆఫీసర్ గట్ల మహేందర్ రెడ్డి హెచ్చరించారు. బుధవారం పట్టణ పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన వివరాలు తెలుపుతూ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని సుందరయ్య నగర్ కాలనీకి చెందిన మాదాసి కార్తీక్ తండ్రి వెంకన్న అనే వ్యక్తి 2020 సంవత్సరంలో భూమి తగాదా విషయంలో పిర్యాదిదారులను కొట్టి గాయపరచిన విషయమై నమోదు అయిన కేసులో నిందితుడుగా ఉన్న వ్యక్తి పై విచారణ జరుగుచున్న సదరు కేసులో న్యాయస్థానం జారీ చేసిన నాన్ బెయిలబుల్ వారెంట్ ఎన్ బి డబ్ల్యూ మేరకు పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేసి, న్యాయస్థానమునకు హాజరుపరచగా, కోర్టు ఆదేశాల ప్రకారం నిందితుడిని న్యాయ రిమాండ్‌కు తరలి ంచామని తెలిపారు. ఎవరైనా కూడా కేసు సంబంధిత విషయా ల్లో కోర్టుకు హాజరు కాకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ గైహాజ రవుతే వారి పట్ల కూడా న్యాయస్థానం నుండి నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేయడం జరుగుతుందని తెలిపారు.

## డీజీపీని కలిసిన ఓరుగంటి శ్రీకాంత్



**తొలి అక్షరం/నరసింహుల పేట అక్టోబర్ 13:** తెలంగాణ రాష్ట్ర నూతనంగా డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన శివధర్ రెడ్డి, ఐపీఎస్ నరసింహులపేట మండల కాంగ్రెస్ పార్టీ యూత్ ఉపాధ్యక్షుడు ఓరుగంటి శ్రీకాంత్ రజక తమ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజల శాంతి భద్రతను కాపాడడంలో పోలీస్ శాఖ చేస్తున్న కృషిని అభినందించారు. నూతన డీజీపీ శివధర్ రెడ్డి తన అనుభవం, దూరదృష్టి, సర్వీసు స్ఫూర్తితో తెలంగాణ పోలీస్ వ్యవస్థను మరింత ప్రజాముఖంగా తీర్చిదిద్దుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. డిజిపికిశాలువా పుష్ప పుష్పంతో ఘనంగా సత్కరించారు

## ఖాజీలను ఘనంగా సన్మానించిన షాద్‌నగర్ మిత్రబృందం

- సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలిచిన కార్యక్రమం





**తొలి అక్షరం/షాద్ నగర్,అక్టోబర్ 15:** మత సామరస్యం, సేవాస్ఫూర్తి, సామాజిక ఐక్యతకు నిదర్శనంగా షాద్‌నగర్ మిత్రబృందం ఆధ్వర్యంలో ఇటీవల ఘనమైన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వం ఇటీవల నియమించిన ఖాజీలు బషారత్ అలీ ఖాన్, ఇబ్రహీంలను సన్మానిస్తూ మిత్రబృంద సభ్యులు వారికి శాలువాలు కప్పి, సన్మాన పత్రాలు అందజేశారు.ప్రభుత్వం నియమించిన ఖాజీ బషారత్ అలీ ఖాన్ హైదరాబాద్ రాజేంద్రనగర్ అత్తాపూర్, ఆరాంఘర్ పరిధుల్లో ఖాజీగా బాధ్యతలు స్వీకరించగా, ఖాజీ ఇబ్రహీం గారిని కూడా ప్రభుత్వం అధికారికంగా నియమించింది. ఈ సందర్భంగా షాద్‌నగర్ మిత్రబృందం వారు ఇది ముస్లిం సమాజానికి గౌరవం,మతపరమైన సేవలకు గుర్తింపుగా అభివర్ణించారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ లక్కాకుల రమేష్ కుమార్, సియాసత్ రిపోర్టర్ మన్సూర్ అలీ ఖాన్, ఉదయం రిపోర్టర్ ఎం.ఎస్. సలీం ప్రధాన అతిథులుగా పాల్గొని ఖాజీలకు అభినందనలు తెలిపారు.సమాజానికి మార్గదర్శకులైన ఖాజీల సేవలను ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో మసూద్ మహమూద్, హాఫీజ్ ఫెరోజ్, షకీల్, హెచ్.పీ. మోహన్, మియా ఖాన్, అట్రాఫ్ అలీ, మన్సూర్ అలీ, జాఫర్, ఎం.ఇబ్రహీం, పరవేస్, ఉబేద్, జమీన్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## మళ్ళీ వలిగొండలో అకస్మాత్తుగా భారీ వర్షం





**తొలి అక్షరం/వలిగొండ, అక్టోబర్, 15:** మంగళవారం కురిసిన వర్షమే కాకుండా మళ్లీ ఈరోజు, అనుకోకుండా వర్షం రావడం వలన, తడిసిన ధాన్యం, రైతుల బాధలు వరుణాతీతంగా ఉన్నాయి. వడ్లు అన్ని మొలకలు రావడంతో మళ్లీ ఎండ పోసి ఆరబోశారు ఇలా వరుణ దేవుడు కరుణించకపోవడంతో రైతులు ఇబ్బందులకు గురవుతున్నారు, అందుకు తక్షణమే వడ్ల కొనుగోలుఏర్పాటుచేయాలని రైతులు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నారు.

# నాణ్యమైన విద్యుత్‌ను అందించడమే ప్రభుత్వ లక్ష్యం..

### శాసనసభ్యులు వైద్యులు భూక్య మురళి నాయక్

**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో అక్టోబర్ 15:** కొతలు లేని నాణ్యమైన విద్యుత్ ను అందించడమే తమ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని శాసనసభ్యులు వైద్యులు భూక్య మురళి నాయక్ అన్నారు. బుధవారం మండలంలోని తన సొంత గ్రామం సోమల తండాలో పర్యటించారు. శాసనసభ్యులు తండా వాసులను ఆప్యాయంగా పలకరిస్తూ వారితో సుఖ సంతోషాలను పంచుకున్నారు. పర్వతగిరి గ్రామంలో పర్యటించి నూతన సబ్స్టేషన్ ఏర్పాటు కోసం విద్యుత్ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే గ్రామంలో స్మశాన వాటిక వద్ద ఏర్పాటు చేస్తున్న నూతన విద్యుత్ స్తంభాలను శంకుస్థాపన చేశారు. అలాగే తండలో నూతన స్తంభాలు ఏర్పాటు చేసి విద్యుత్తు లైనులను ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ.. నాణ్యమైన, కోతలు లేని విద్యుత్ ను అందించడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. రైతులకు, నిరుపేదలకు లాభసాటిగా ఉండే పథకాలను కొనసాగిస్తూనే, విద్యుత్ రంగాన్ని పునరుద్ధరించే ప్రజా ప్రభుత్వంప్రయత్నం చేస్తుందని తెలిపారు. ఆరు గ్యారంటీలలో భాగంగా ఇచ్చిన మాట ప్రకారం గృహ జ్యోతి పథకాన్ని ప్రభుత్వం విజయవంతంగా అమలు చేసింది. 200 యూనిట్లు లోపు, విద్యుత్ వాడే వినియోగదారులకు విద్యుత్ ను అందిస్తుందని తెలిపారు. విద్యుత్



ప్రమాదాల పట్ల జాగ్రత్తలు వహించాలని కోరారు. వ్యవసాయ పొలాల దగ్గర స్టార్టర్ లకు మోటార్ ఎర్తింగ్ చేసుకోవాలని, అలాగే ఇంటి దగ్గర కూడా ఎర్తింగ్ చేసుకోవాలని తెలిపారు. దుస్తువులు ఆరవేయడానికి ఐరన్ వైర్ వాడకూడదని చెప్పారు. పర్వతగిరి గ్రామంలోనీ రైతులకి ఉన్నటువంటి విద్యుత్ సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించేలా విద్యుత్ ఏఈ కి సూచనలు చేశారు. వర్షాకాలంలో చెట్లు విరిగి విద్యుత్ లైన్ ల మీద పడడం, లైన్ తెగి కింద పడిపోయినప్పుడు వెంటనే రైతులు తమ లైన్మెన్ లేదా AEకి సమాచారం అందించాలని సూచించారు . విద్యుత్ ప్రమాదాల సమయం లో విద్యుత్ టోల్ ఫ్రీ నంబర్ 1912 ఉపయోగించుకోవాలని తెలిపారు. మహబూబాబాద్ సెక్షన్ లో పనిచేస్తున్న ఇంజనీర్లకు, విద్యుత్ సిబ్బందికి విద్యుత్ అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ అందించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, గ్రామస్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.



# అగ్రవర్ణాల కుట్రలను సహించం... ఇక బీసీ సమాజం మోసపోదు




**రాబోయే మూడేళ్లలో బీసీలదే రాజ్యాధికారం**

**టిఆర్పి అధ్యక్షుడు , ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న స్పష్టం**

**వందమందికి పైగా పార్టీలో చేరిన సభ్యులు**

**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 15:** షాద్‌నగర్ పట్టణంలో బీసీ ఐక్యతా స్ఫూర్తి మరింత బలపడుతోంది. టిఆర్పి పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న బీసీల చైతన్యమే భవిష్యత్తు రాజకీయ దిశను నిర్ణయిస్తుందని అన్నారు.బుధవారం షాద్‌నగర్ పట్టణంలోని హెూటల్ గోదావరి సమీపంలో నిర్వహించిన బీసీ ఆత్మగౌరవ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా బీసీ మహాసభ రంగారెడ్డి జిల్లా యువత విభాగం అధ్యక్షుడు శ్రీధర్ వర్మ ఆధ్వర్యంలో వందమందికి పైగా కొత్త సభ్యులు టిఆర్పి పార్టీలో చేరారు.మల్లన్న వారిని కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.అనంతరం మాట్లాడుతూ మల్లన్న మాట్లాడుతూ....బీసీల ఆత్మగౌరవం, రిజర్వేషన్లు, రాజ్యాధికారం కోసం పోరాడే పార్టీగా టిఆర్పి రూపొందింది.78 ఏళ్ల పరిపాలనలో బీసీలు రాజాధికారానికి దూరంగా ఉంచబడ్డారు. కానీ ఇక పరిస్థితులు మారాయి. గ్రామ స్థాయిలోనుంచి రాష్ట్ర స్థాయివరకు బీసీలు చైతన్యవంతంగా ఐక్యమవుతున్నారు.రాబోయే మూడేళ్లలో



తెలంగాణలో బీసీలదే రాజ్యాధికారం స్పష్టం చేశారు. తాను నేతృత్వం వహిస్తున్న టిఆర్పి పార్టీ బీసీల హక్కుల కోసం కడపటి దాకా పోరాడుతుందని మల్లన్న స్పష్టం చేశారు.బడుగు బలహీన ప్రజల హక్కుల కోసం నిలబడుతుంది. ఈ పోరాటం కేవలం రాజకీయమే కాదు.సామాజిక సమానత్వం కోసం కూడా అని ఆయన తెలిపారు.తెలంగాణ రాజ్యాధికార పార్టీ వైపు బీసీలు మొగ్గు చూపుతున్నారని , 78 ఏళ్లకాలంలో అగ్రవర్ణ కులాల బిసి సమాజాన్ని మోసం చేస్తున్న తీరును పసిగట్టారని, చరిత్రలో వివిధ పార్టీల జెండాలు మోసం ,కానీ ప్రస్తుతం బీసీ ల జెండాలు మోస్తున్నాం. రాబోయే మూడేళ్ల కాలంలో ముఖ్యమంత్రి సీటు అధిరోహించి అసెంబ్లీ, మండలి, కార్పొరేషన్ సీట్లు సాధించి పదిలం చేసుకుంటామని, అగ్రవర్ణ కులాలు తమపై కుట్రలు కుతంత్రాలు చేస్తే, బిసిల హక్కులు కాలరాస్తే తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు.అనంతరం శ్రీధర్ వర్మ మాట్లాడుతూ... బీసీల చైతన్యం కోసం గ్రామ గ్రామాలలో కార్యచరణ రూపొందించి, రాజ్యాధికారమే లక్ష్యంగా ముందుకు సాగుతామన్నారు. టిఆర్పి నాయకులు నీరాటి ఆంజనేయులు, గుడాల గిరిబాబు , జనార్ధన్, రంగారెడ్డి జిల్లా బీసీ మహాసభ యువత అధ్యక్షులు శ్రీధర్ వర్మ, సోలిపేట శంకర్ ముదిరాజ్, నర్సింలు, గణేష్, యాదగిరి, రవి, శేఖర్,కూతలి వేణుగోపాల్, రామచందర్, కె.యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42% రిజర్వేషన్లు 9వ షెడ్యూల్‌లో చేర్చి అమలు చేయాలి

● ఆర్డీఓకు వినతి పత్రం అందజేసిన ధర్మ సమాజ్ పార్టీ నాయకులు



**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 15:** రాష్ట్రంలోని బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించి వాటిని భారత రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్‌లో చేర్చి పక్కగా అమలు చేయాలని డిమాండ్ చేశారు ధర్మ సమాజ్ పార్టీ నాయకులు.గౌరవ బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ విశారదన్ మహరాజ్ ఆదేశాల మేరకు, బుధవారం రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ ఆర్డిఓ సరిత మేడం గారిని పార్టీ ప్రతినిధులు కలిసి విజ్ఞాపన పత్రం అందజేశారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ...రాష్ట్రంలో బీసీలకు న్యాయం జరగాలంటే 42% రిజర్వేషన్లు చట్టబద్ధంగా 9వ షెడ్యూల్‌లో చేర్చడం తప్పనిసరి అని పేర్కొన్నారు. గౌరవ విశారదన్ మహరాజ్ నాయకత్వంలో ఏర్పడిన బీసీ %-%ఎస్సీ - ఎస్టి జేఏసీ రిజర్వేషన్ల సాధన కోసం నిరంతరం పోరాటం కొనసాగిస్తోందని వారు గుర్తు చేశారు.అలాగే, ఫరూక్‌నగర్ మండలానికి చెందిన జడ్పీటీసీ మరియు ఎంపీపీ స్థానాలకు గత అనేక సంవత్సరాలుగా ఎస్సీ రిజర్వేషన్ రాలేదని వారు తెలిపారు. ఈ మండలంలో ఎస్సీ జనాభా అధికంగా ఉందని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలానికి ఎస్సీ రిజర్వేషన్ కేటాయించేలా చర్యలు తీసుకోవాలని ఆర్డీవో కు విజ్ఞప్తి చేశారు.బీసీల హక్కుల సాధన కోసం ధర్మ సమాజ్ పార్టీ పోరాటం కొనసాగుతుందని నేతలు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ధర్మ సమాజ్ పార్టీ అధ్యక్షుడు గంట్లవెల్లి రాకేష్, జిల్లా నాయకులు నరసింహ, స్టాలిన్ రవీంద్ర మహారాజ్, చెన్నగళ్ళ నరేష్, కంసాన్‌పల్లి చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# షాద్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అబ్దుల్ కలాం జయంతి వేడుకలు






**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 15:** షాద్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భారతరత్న డా. ఎ.పి.జె. అబ్దుల్ కలాం జన్మదినం సందర్భంగా బుధవారం నా అబ్దుల్ కలాం జయంతి ఉత్సవము ను సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంను పురస్కరించుకొని సమావేశ మునకు అధ్యక్షత వహించిన వైస్ ప్రిన్సిపాల్ పాలాది శ్రీనివాసులు మాట్లాడుతూ డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ఎంతో ఉన్నత స్థాయిలో ఉన్నప్పటికీ సాధారణ జీవితం గడిపారని, ఆయన చెప్పిన విధంగా అపజయాలను భవిష్యత్తు పాఠాలుగా తీసుకొని ముందుకు వెళ్లాలని తెలిపారు.విద్యార్థుల పైన ఈయనకున్న ఆసక్తిని గమనించి వీరి జన్మదినమును ప్రపంచ విద్యార్థి జన్మదినముగా జరుపుకుంటున్నారని గుర్తు చేశారు.ఈ సందర్భంగా విద్యార్థుల ప్రతిభను వెలికి తీసే విధంగా "నేటి సమాజంలో కృత్రిమ మేధస్సు పాత్ర"- అనే అంశంపై విద్యార్థి సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో కళాశాల సాంస్కృతిక శాఖ కన్వీనర్ మరియు ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎస్.రవి ప్రసాద్ మాట్లాడుతూ డా. ఎ.పి.జె. అబ్దుల్ కలాం క్షిపణి శాస్త్రవేత్తగా, రాష్ట్రపతిగా సేవలందించి దేశానికి గొప్పకీర్తిని అందించారన్నారు. విద్యార్థులు ఆయన వ్యక్తిత్వాన్ని అలవర్చుకోవాలన్నారు. కంప్యూటర్ సైన్స్ అధ్యాపకులు యాదగిరి మాట్లాడుతూ, నేడు సమాజంలో కృత్రిమ మేధస్సు (ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్) అన్ని రంగాలలో ప్రవేశించిందనీ, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో విద్యార్థులు కూడ రాణించాలని అభిప్రాయపడ్డారు. విదేశీ సామాజిక మాధ్యమాలు గూగుల్ మెయిల్, వాట్సాప్, మైక్రోసాఫ్ట్, చాట్-జిపిటి మొదలైన వాటిని విడిచి, వాటికి బదులుగా జోహెూ మెయిల్, ఇన్స్టాగ్రామ్, పెర్ప్లెక్సిటి వంటి వాటిని వాడాలని కోరారు. ప్రస్తుత దేశ, కాల, పరిస్థితులకు అనుగుణంగా మనం కూడా మారితే, దేశ సంపదను అభివృద్ధి చేయవచ్చని తెలిపారు.ఈ సదస్సులో బి.కాం. తృతీయ సంవత్సరం విద్యార్థులు చాంద్ ఆలమ్, రాహుల్, శ్రీశైలం తమ ప్రెసెంటేషన్ ద్వారా ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ వివిధ రంగాల్లో అభివృద్ధి చెందిన తీరును వివరించారు. సదస్సులో విద్యార్థులు అడిగిన సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో వాణిజ్య శాస్త్ర అధ్యాపకులు డా.జయ కాగడ,డా.అనురాధ, ఫిజికల్ డైరెక్టర్ డా.నదీరా బేగం, ఇతర అధ్యాపకులు సుష్మిత, చామంతి, సందీప్, మురళిలతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# భారత ప్రతినిధులు జిఎల్ఎస్ 2025లో భవిష్యత్ కార్యక్రమాల అమలుపై చర్చలు



**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 15:** యునైటెడ్ పీస్ కీపర్స్ ఫెడరల్ కౌన్సిల్ (యు ఎన్ పి కే ఎఫ్ సి) ఆధ్వర్యంలో జరుగనున్న గ్లోబల్ లీడర్షిప్ సమ్మిట్ 2025 ( జి ల్ ఎస్ 2025) 'వన్ ప్లానెట్,వన్ విషన్, యునైటెడ్ ఇన్ యాక్షన్ అనే థీమ్‌తో ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తోంది. యువతలో నాయకత్వ లక్షణాలను పెంపొందించడం, సామాజిక సేవ, శాంతి, అభివృద్ధి కార్యక్రమాలను బలోపేతం చేయడం, యునైటెడ్ నేషన్స్ స్థాపన 80వ వార్షికోత్సవాన్ని ఘనంగా జరుపుకోవడం ఈ సదస్సు ప్రధాన లక్ష్యాలు.ప్రముఖ అంతర్జాతీయ సంస్థలు యూ ఎన్ ఎ – యూఎస్ ఎ, రాయల్ సొసైటీ అఫ్ సెయింట్ జార్జ్, వరల్డ్ బుక్ అఫ్ రికార్డ్స్ లండన్,(యు ఎన్ పి కే ఎఫ్ సి) గ్లోబల్ గ్రూప్ లు భాగస్వాములుగా పాల్గొంటున్నాయి. 120కి పైగా దేశాల నాయకులు, యువ ప్రతినిధులు, అంతర్జాతీయ సంస్థల భాగస్వాములు శాంతి, అభివృద్ధి, స్థిరమైన అభివృద్ధి లక్ష్యాల (ఎస్ డి జి లు) అమలుపై తీవ్ర చర్చలు జరుపుతున్నారు.భారత బృందంలో డాక్టర్ రవురి బాలరాజు (చైర్మన్, డబ్బుల్ ఆహ్ ఆర్ సి –యూ ఎన్ పి కే ఎఫ్ సి కంట్రీ డైరెక్టర్ ఇండియా), బి. వల్లి పద్మ (నేషనల్ డైరెక్టర్, డబ్బుల్ ఆహ్ ఆర్ సి ఇండియా), బంటారం రాఘవేంద్ర గౌడ్ (డైరెక్టర్, డబ్బుల్ ఆహ్ ఆర్ సి తెలంగాణ , యూ ఎన్ పి కే ఎఫ్ సి తెలంగాణ) ప్రముఖులుగా పాల్గొన్నారు. తెలంగాణ బృందం స్థానిక స్థాయిలో యువత, మహిళల నాయకత్వాన్ని పటిష్ఠపరచడం, శాంతి, సామాజిక సేవా కార్యక్రమాల అమలుకు సమర్థ వ్యూహాలు, ప్రణాళికలపై లోతైన చర్చలు సాగిస్తోంది.జి ఎల్ ఎస్ 2025 భారత బృందానికి భవిష్యత్ కార్యక్రమాల అమలుపై పటిష్ఠ ప్రణాళికలు, వ్యూహాలు, కార్యాచరణలకు బలమైన వేదికగా మారింది. శాంతి, ఐక్యత, అభివృద్ధి దిశగా భారత బృందం దూసుకుపోతోంది.

# ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నాం

- అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే





**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 15:** ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. బుధవారం చంద్రాయన్ గూడలో మహిళా డ్వాక్రా భవనం (12 లక్షలు), మేకగూడ నుండి జెపి దర్గా రోడ్ వరకు బీటీ రోడ్డు నిర్మాణం (70 లక్షలతో) పనులకు భూమి పూజ చేశారు. రంగాపూర్ లో అంగన్వాడీ కేంద్రం నిర్మాణానికి (15 లక్షలు) శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఎం శివశంకర్ గౌడ్,గోవర్ధన్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు జంగ నరసింహులు, నాయకులు జిల్లెల్ల బాల్ రెడ్డి, కొమ్ము కృష్ణ , దేపల్లె కుమార్ గౌడ్, చంద్రపాల్ రెడ్డి, సి నర్సింలు, ధారలింగం, సి, అన్వర్ భాష, గుండుబాయి సుధాకర్ రెడ్డి, అడ్వకేట్ శ్రీనివాస్ రెడ్డి, మోహన్ రెడ్డి, అనసూజమ్మ,విఘ్నేష్ రెడ్డి, పర్వతాలు, బి రాజు ముదిరాజ్, రంగాపూర్ ఎనుగొండ రమేష్ గౌడ్, జటావత్ రాజు నాయక్, మూడవత్ గబ్రుచౌహాన్, పాత్లావత్ శ్రీను నాయక్, నాయ నవపేట్ రవీందర్ గౌడ్,గడ్డం జంగయ్య ,కల్వకోలు శేఖర్ గౌడ్, ఆకుల జ్ఞానేశ్వర్, తోట మహేందర్, జింకల జంగయ్య, కేశవులు, హనుమంతు, తదితరులున్నారు.

# అద్భుతాలు చేయాలి.. అంతర్జాతీయంగా ఎదగాలి.

- పులి పిల్లను సత్కరించిన జర్నలిస్ట్ కేపీ, లక్కకాకుల రమేష్ కుమార్
- ఇలాంటి ప్రతిభావంతులకు అండగా ఉంటామని హామీ



**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 15:** అతి చిన్నతనంలోనే పులి పిల్లలా అద్భుతాలు చేసి చరిత్ర సృష్టించడం మామూలు విషయం కాదని, ఇలాంటి బాలికల అవసరం దేశానికి ఎంతో ఉందని జర్నలిస్ట్ లు కెపి, లక్కాకుల రమేష్ కుమార్ అన్నారు. కొందుర్గు మండల కేంద్రానికి చెందిన జిల్లెల్ల జంగయ్య కూతురు భవ్య తేజినీ అండర్ 17 లో జరిగిన రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలలో రెండు బంగారు పతకాలు, ఒక వెండి పతకాన్ని సాధించిన నేపథ్యంలో బుధవారం బాలికను ఘనంగా శాలువాతో సత్కరించారు. జంగయ్య తన కూతురుతో కలిసి బుధవారం జర్నలిస్ట్ కేపీ స్వగృహానికి చేరుకుని బాలికను పరిచయం చేశారు. బాలికకు తమ ఆశీస్సులు కావాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలిక తాను ఎంచుకున్న రంగంలో మరింత ఉత్సాహంగా ముందుకు సాగి అద్భుతాలు సృష్టించాలని ఆకాంక్షించారు. బాలికకు తామ నిరంతరం అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ప్రస్తుత తరుణంలో ఇలాంటి యుద్ధ విద్యల్లో బాలికలు ఆరితేరవలసిన అవసరం ఎంతో ఉందని వారు అభిప్రాయపడ్డారు.



# పండరీ పురం మహారాష్ట్ర పద్మశాలి సంఘం ఆడిటోరియం

**భక్త పోతన పౌరాణిక పద్య నాటకం ప్రదర్శన**

**పోతన పాత్రలో ప్రముఖ ఆర్థోపెడిక్ డా.. చింతల పాటి శూలపాణి హైద్రాబాద్**

**ఆంజనేయుడి పాత్రలో షాద్ నగర్ కళాకారుడు జాతీయ విశ్వకర్మ లెజెండరీ కళశ్రీ వడ్ల రమేశ్ చారి**

**నాటకాని తిలకించిన సినీ నటుడు శ్రీ కోట శంకర్ రావ్**





**తొలి అక్షరం/షాద్ నగర్,అక్టోబర్ 15:** శ్రీ కాశీ నాగ విశ్వేశ్వర స్వామి సాంస్కృతిక సేవా సంస్థ వనస్థలిపురం వారి ఆధ్వర్యంలో పండరీ పురం పాండు రంగడి వారి దివ్యాశీస్సులతో బుధవారం నా రాత్రి డా.చింతల పాటి శూలపాణి వనస్థలిపురం నేతృత్వంలో భక్త పోతన పౌరాణిక పద్య నాటకంను పాండు రంగడి భక్తులు, వేద పండిత సుమారు 200 పై చిలుకు బ్రాహ్మణులు తిలకిస్తూ ఆనందోత్సవంతో రాత్రంతా జాగరణ చేశారు.కాళాకారులందరికీ క్రొత్త వస్త్ర దుస్తులు అందించారు.డాక్టర్ శూలపాణి సాక్షాత్తు పోతన పాత్రలో చెప్పిన విధంగా పద్యాలు ఆలపించి భక్తులకు భాగవతం విన్నట్టుగా అనిపించింది. షాద్ నగర్ కళాకారుడు జాతీయ విశ్వకర్మ లెజెండరీ కళాశ్రీ శ్రీ వడ్ల రమేశ్ చారి ఆంజనేయుడి పాత్రలో నటించి అద్భుతమైన కంఠ ధ్వని డైలాగ్స్ తో ప్రేక్షకులను అబ్బురపరిచారు. సినీ నటుడు శ్రీ కోట శంకర్ రావ్ భళా ఆంజనేయ భళా పోతన అంటూ ఆశీర్వదించారు.నాటకం అనంతరం జై శ్రీరామ్ జై శ్రీరామ్ నామంతో భక్తులందరి చేతులకు పని చెప్పి భజన చేయించారు.... తదుపరి కళాకారులనదర్ని సన్మానించారు.షాద్ నగర్ కళాకారులు శ్రీ వడ్ల రమేశ్ విశ్వకర్మ కళాజ్యోతి తో పాటు కళాకారులందరినీ ఘనంగ సత్కరించారు.ఈ కార్యక్రమంలోని బాగంగా నాటకం ఒక ప్రత్యేక కార్యక్రమంఅనంతరం ఈ బ్యాగులు కళారుల దానికి ఇచ్చారు.

# సాధారణ కాన్పులను ప్రోత్సహించాలి

- జన్మించిన పిల్లల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలి
- బాల్య వివాహాలను నిర్మూలించాలి





**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో అక్టోబర్ 15:** సాధారణ కాన్పులను ప్రోత్సహించాలని, జన్మించిన పిల్లల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని శాసనసభ్యులు వైద్యులు భూక్య మురళి నాయక్ సూచించారు. బుధవారం నియోజకవర్గ కేంద్రంలోని గిరిజన భవన్ లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయించిన మేరకు పోషణ మాసం కార్యక్రమం మహబూబాబాద్ ప్రాజెక్ట్ పరిధిలో ఉన్న క్లస్టర్ల ను కలిపి పోషణ్ అభియాన్ పోషణ మాసోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన శాసనసభ్యులు వైద్యులు భూక్య మురళి నాయక్ మాట్లాడుతూ.. గర్భిణీ స్త్రీలు బాలింతలు పిల్లలు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు.గర్భిణీ స్త్రీ పేరు నమోదు చేసిన నాటినుండి పోషణ గురించి వివరిస్తూ ఏ సమయానికి ఏ టీకాలు తీసుకోవాలో గర్భిణీ స్త్రీలలో రక్తహీనత సమస్య రాకుండా గర్భిణీ స్త్రీలు నార్మల్ డెలివరీ అయ్యేటట్లుగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో డెలివరీ అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని, పిల్లలు జన్మించిన తర్వాత వారికి పోలియో,ఇతర టీకాలు సరియైన సమయానికి ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని పోలియో రహిత ఆరోగ్య తెలంగాణ ఏర్పాటు అయ్యే దిశగా పనిచేయాలని,బాల్య వివాహాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని,అదేవిధంగా చైల్డ్ లేబర్ యాక్ట్ ప్రకారంగా చిన్న పిల్లలను పనిలో ఉండకుండా బడిలో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. అదేవిధంగా ఆడపిల్లలకు జన్మనిచ్చిన తల్లిదండ్రులు వారిని విక్రయించకుండా, అబార్షన్లు చేసుకోకుండా చూడాలని, ఆడపిల్లలను సంరక్షించే విధంగా చూడాలన్నారు. ప్రభుత్వం గర్భిణీ స్త్రీలకు, పిల్లలకు అందిస్తున్న గుడ్లు, పాలు, పప్పు దినుసులు, బాలామృతం వారికి అందే విధంగా చూడాలని ఆదేశించారు.ఈ సందర్భంగా గర్భిణీ మహిళలకు శ్రీమంతం వేడుక, చిన్నారులకు విద్యాభ్యాసం, అన్న ప్రసన్న కార్యక్రమం నిర్వహించబడ్డాయి. శాసనసభ్యులు ఆశీర్వచనాలు అందించి సంతోషాన్ని పంచారు.ఈ కార్యక్రమంలో సీడీపీఓ శిరీష, విడబ్ల్యూ సబిత, ఏసిడిపిఓ అఖిల, కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ మండల అధ్యక్షులు మిట్టకంటి రాంరెడ్డి, యూత్ జిల్లా అధ్యక్షులు అజ్మీర సురేష్ నాయక్, జిల్లా నాయకులు, అధికారులు, అంగన్వాడి టీచర్లు, ఆయాలు, పట్టణ షాక్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు,యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హైడ్రాతో హైదరాబాద్‌ని హడలెత్తించిన కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలి

- ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి
- ఎల్లారెడ్డి గూడలో ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 15:** హైడ్రాతో హైదరాబాద్ నగర వాసులని అదలెత్తించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని సోమాజిగూడ డివిజన్లోని ఎల్లారెడ్డిగూడ బస్తిలో నిర్వహించిన ఉప ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు.ఎల్లారెడ్డి గూడ వాసులతో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ మాగంటి సునీతమ్మ గెలుపు కొరకు ప్రతి ఒక్కరు కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి. ఈ ప్రచారంలో స్థానిక భూత్ ఇంచార్జి రాణి షాద్నగర్ నియోజకవర్గం చెందిన కొందుర్గు మాజీ జెడ్పిటిసి తనయుడు రామక్రిష్ణ,ఉపసర్పంచ్ రవీందర్ రెడ్డి,నాయకులు గూడూరు జ్ఞానేశ్వర్,పెరుమాళ్ రెడ్డి, చెంద్రయ్య,నగేష్,రాజు,ఆనంద్ చారి తదితరులు పాల్గొన్నారు.

# సొంటిరెడ్డి రంజిత్ రెడ్డిని పరామర్శించిన చిన్న కొర్వోల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు



**తొలి అక్షరం/నెక్కొండ అక్టోబర్ 15:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో టి పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి వారి ఇంట్లో వారి యొక్క తాతమ్మ చనిపోయినందున వారిని పరామర్శించి, సంతాపం తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతల వేణుగోపాల్ గౌడ్, కొయ్యడ రాజు గౌడ్, గంగపూరి చంద్రమౌళి గౌడ్, కొయ్యడ ఐలయ్య, కొండపల్లి వెంకట్ రెడ్డి, బొడ్డుపల్లి యాకయ్య,భూక్య హరిలాల్, గుగులోతు శ్రీనివాస్, మూడు రాంబాబు, లింగాల వెంకన్న,కాసాని అశోక్, ఆత్మకూరి ఎర్ర సారంగపాణి, తొగరు కుమార స్వామి, మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# దొంతి మాధవరెడ్డిని పరామర్శించిన సీఎం రేవంత్ రెడ్డి





**తొలి అక్షరం/నెక్కొండ అక్టోబర్ 15:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రం నుండి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి వారి మాతృమూర్తి స్వర్గీయ దొంతి కాంతమ్మ వారి దశదిన కర్మలో పాల్గొని,పుష్పాంజలి ఘటించి,కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొంగిలేటి శ్రీనివాసరెడ్డి మంత్రి పొంగిలేటి, సీఎం పి ఆర్ ఓ వేం నరేందర్ రెడ్డి. నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భక్తీ అశోక్, నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, హరి ప్రసాద్, బండి శివ తదితరులు పాల్గొన్నారు.

# కోటగుళ్ళను సందర్శించిన వరల్డ్ హెరిటేజ్ వాలంటీర్స్






**తొలి అక్షరం/గణపురం:** మండల కేంద్రంలోని కోటగుళ్ళను సందర్శించిన వరల్డ్ హెరిటేజ్ వాలంటీర్స్ 2025 10 రోజుల శిక్షణలో భాగంగా దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి ఇరాన్ దేశం నుండి శిక్షణ నిమిత్తం రామప్ప లో జరుగుతున్న వరల్డ్ హెరిటేజ్ వాలంటీస్ క్యాంపు కి వచ్చిన శిక్షణ విద్యార్థిని విద్యార్థులు శిక్షణలో భాగంగా ఫీల్డ్ విసిట్ కోసం కారంపూర్ కోట గుళ్లను సందర్శించారు వీరికి డాక్టర్ కుసుమ సూర్య కిరణ్ అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్ వారికి ఘనపూర్ దేవాలయాల చరిత్రను వాటి ఇంపార్టెన్స్ ని వివరించారు. అలాగే కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ ప్రొఫెసర్ పాండురంగారావు టెక్నికల్ గా ఘనపూర్ దేవాలయం ఆర్కిటెక్చర్ని వివరించారు. అదేవిధంగా కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ శ్రీధర్ రావు, కోఆర్డినేటర్ వరల్డ్ హెరిటేజ్ క్యాంప్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుంది

**కేసీఆర్ నాయకత్వాన్ని ప్రజలు బలంగా కోరుకుంటున్నారు**

**జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మాగంటి సునీత గెలుపు ఖాయం**

**కారు గుర్తుకు ఓటేస్తామని ప్రజలే స్వచ్ఛందంగా చెబుతున్నారు**

**మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**

**రహమత్ నగర్ లో ఇంటింటి ప్రచారం చేసిన అంజయ్య యాదవ్, పార్టీ శ్రేణులు**





**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 15:** సంక్షేమ సారథి, హైదరాబాద్ అభివృద్ధి ప్రదాత మాజీ సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని నగర ప్రజలు బలంగా కోరుకుంటున్నారని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా బుధవారం రహమత్ నగర్ డివిజన్ లో మాగంటి సునీతకు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించిన అనంతరం మాట్లాడారు. నాటు కేసీఆర్ పాలనను ఇప్పటికీ ప్రజలు మర్చిపోలేకపోతున్నారని, ఎవరిని కదిలించిన కేసీఆర్ సంక్షేమాన్ని గుర్తు చేస్తూ ఆయన నాయకత్వం మరో మరో ప్రజలకు అవసరమనే విషయాన్ని బహిరంగంగానే చెబుతున్నారని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో వెనుకబాటుకు గురైన నగర బస్తీలు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం ఏ విధంగా అభివృద్ధి చెందిందో మనందరికీ తెలుసు అని, ప్రపంచ స్థాయి పరిశ్రమలు, అభివృద్ధి చెందిన దేశాలకు దీటుగా నగరంలో మౌలిక వసతులు కల్పన, సామాన్య ప్రజలు సైతం ప్రశాంత వాతావరణంలో జీవించే విధంగా శాంతి భద్రతల పరిరక్షణ, నగరవాసులకు ఉపాధి మార్గాలు చూపే కేంద్రాల ఏర్పాటు వంటి ఎన్నో వసతులను కల్పించిన ఘనత కేసీఆర్, బీఆర్ఎస్ ప్రభుత్వానిదని గుర్తు చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మాగంటి సునీత గెలుపు ఖాయమనే భావన కలుగుతుందని, మోసపూరిత ప్రకటనలు చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ను ప్రజలు నమ్మే స్థితిలో లేరనే విషయం ప్రజలతో మాట్లాడితే తెలుస్తుందని వివరించారు. బీఆర్ఎస్ పార్టీపై, నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిపై ప్రజలకు సంపూర్ణ నమ్మకం ఉందని చెప్పారు. ఏ గడపను కదిలించిన కారు గుర్తుకు ఓటేస్తామని ధీమాగా చెప్పడం గర్వంగా ఉందని అభిప్రాయపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న తెలంగాణ ప్రజలు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మాగంటి సునీత గెలుపు కోసం తమ వంతుగా కృషి చేయాలని కోరారు. షాద్ నగర్ నియోజకవర్గ స్థానిక పార్టీ నేతలు, కార్యకర్తలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# యాదగిరిగుట్ట ప్రింట్ మీడియా యూనియన్ నూతన అధ్యక్షుడిగా బూడిద శ్రీహరి , గౌరవ అధ్యక్షుడిగా కళ్లెం సంపత్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 15:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట ప్రింట్ మీడియా యూనియన్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికయింది. యూనియన్ అధ్యక్షుడిగా బూడిద శ్రీహరి ( ఆంధ్రజ్యోతి ), గౌరవ అధ్యక్షుడిగా కళ్లెం సంపత్ ( సాక్షి ) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.బుధవారం యాదగిరిగుట్టలో ప్రింట్ మీడియా జర్నలిస్టులు యాదగిరిగుట్ట ప్రింట్ మీడియా యూనియన్ నూతన కమిటీ ఎన్నికల సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా యూనియన్ నూతన అధ్యక్షుడిగా బూడిద శ్రీహరి( ఆంధ్రజ్యోతి) ,కళ్లెం సంపత్ ( సాక్షి )లతోపాటు గౌరవ సలహాదారులుగా రాఘవుల అశోక్ కుమార్ ( ఈనాడు ), రాగి సహదేవ్ ( గ్రేటర్ డిజిటల్ న్యూస్ పోస్ట్ ), కైరంకొండ నవీన్ కుమార్ ( యాదగిరి న్యూస్ ), రాగి చంద్రశేఖర్ లు ఎన్నికయ్యారు . యూనియన్ ముఖ్య సమన్వయకర్తగా తండ జహంగీర్ నమస్తే తెలంగాణ, వర్కింగ్ ప్రెసిడెంట్ లుగా సిహెచ్ శేఖర్ ( ప్రజాపక్షం ) , ఆకుల గిరిబాబు ( ఆంధ్రప్రభ ) , ఉపాధ్యక్షులుగా పుట్ట హను మంత్ సోలాపూర్ వెంకటేష్ , ప్రధాన కార్యదర్శిగా ఇండ్ల మచ్చేందర్ ( ప్రజాతంత్ర ) , సెక్రటరీ జనరల్గా ఏలూరీ విక్రమ్ ( ఈనాడు ), కోశాధికారులుగా ఆరుట్ల కిషోర్ కుమార్,డంగు నరేందర్, ప్రచార కార్యదర్శి మొగిలిపాక కనకరాజు,సంయుక్త కార్యదర్శులుగా కొల్ల సందీప్ రెడ్డి , బి అమర్నాథ్ , కార్యవర్గ సభ్యులుగా సుక్కల సంజీవ, శిఖ సాయి కిషోర్ , కర్రే గణేష్ , మీస వెంకటేష్,ఓరుగంటి శివకుమార్,తదితరులు ఎన్నికయ్యారు.ఈ కమిటీ రెండు సంవత్సరాల పాటు కొనసాగుతుందని యాదగిరిగుట్ట ప్రింట్ మీడియా జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాడుతామని,జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తామని నూతన కార్యవర్గం ప్రకటించింది.

# 18న తెలంగాణ రాష్ట్ర బందును విజయవంతం చేయాలి

**బీసీ జేఏసీ రాష్ట్ర సంఘం పిలుపు మేరకు**

**మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు గుండాగాని వేణు**



**తొలి అక్షరం/మరిపెడ ఆగస్టు 15:** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో బీసీ బందును విజయవంతం చేయాలని బిసి జేఏసీ చైర్మన్, బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు గుండాగాని వేణు పిలుపునిచ్చారు,బీసీ రిజర్వేషన్లు పెంచాలని దశాబ్దాలుగా మనం పోరాటం చేయడం మూలంగా రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లు పెంచుతూ జీవో నెంబర్ తొమ్మిదిని విడుదల చేయడం జరిగింది, బీసీ రిజర్వేషన్ల పెంపును వ్యతిరేకిస్తూ రెడ్డి జాగృతికి చెందిన కొందరు నేతలు మన బిసి రిజర్వేషన్లను కోర్టులో కేసులు వేసి అడ్డుకుంటున్నారని, మనని అడుగడుగునా అవమానిస్తున్నారని,ఐదు శాతం లేనటువంటి రెడ్డి వాళ్ళు 60% ఉన్న బీసీలను రాజకీయంగా అణిచివేయాలని చూస్తున్నారని, బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ రక్షణ కల్పించాల్సిన పార్టీలు బీసీల పట్ల చిన్నచూపు చూపుతూ తమాషా చేస్తున్నారని, అన్నారు,ఇలాంటి కీలక సమయంలో మన బీసీల భవిష్యత్తు కోసం మన జాతి ఆత్మగౌరవం కోసం హైకోర్టు తీర్పును నిరసిస్తూ అలాగే బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ రక్షణలు కల్పించాలని, ప్రధాన డిమాండ్లతో బీసీ జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపుమేరకు ఈనెల 18వ తారీఖున తెలంగాణ రాష్ట్ర బందుకు పిలుపునివ్వడం జరిగిందని. ఈ బంద్ నేటి మన బిడ్డల భవిష్యత్తు కోసమే మన ఆత్మ గౌరవాన్ని చాటడానికి మన బీసీల ఐక్యతను మరొకసారి రుజువు చేస్తూ నేటి నుంచి 18వ తారీఖున నిర్వహించే రాష్ట్ర బంద్ వరకు జరుగు కార్యక్రమాలన్నింటినీ విజయవంతం చేయాలని పిలుపునిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో బిసి సీనియర్ నాయకులు రాంపల్లి అబ్బయ్య, బిఎస్ రాజు, మరిపెడ మండలం బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఉప్పల రమేష్,ప్రధాన కార్యదర్శి కొత్తకొండ భరత్, రామచంద్రయ్య,యూత్ అధ్యక్షులు పవన్,సాయి, లింగమూర్తి,అర్జున్, ప్రవీణ్ ,బీసీ యువ నాయకులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్‌రెడ్డికి ఎదల్ల యాదవ రెడ్డి సన్మానం

**మహబూబాబాద్ నేతతో ముఖ్యమంత్రి ఆత్మీయ భేటీ అభివృద్ధి, పార్టీ బలోపేతంపై చర్చ**

**వరంగల్ పర్యటనలో ముఖ్యమంత్రిని కలిసిన మహబూబాబాద్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు**

**కండువా కప్పి ఘన సత్కారం సాదరంగా పలకరించిన సీఎం**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ అక్టోబర్ 15:** తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్‌రెడ్డి వరంగల్ పర్యటన సందర్భంగా, మహబూబాబాద్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఎదల్ల యాదవ రెడ్డి ప్రత్యేకంగా ఆయనను కలుసుకున్నారు. మర్యాదపూర్వకంగా జరిగిన ఈ భేటీలో ఎదల్ల యాదవ రెడ్డి ముఖ్యమంత్రికి కండువా కప్పి ఘనంగా సన్మానించారు. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్‌రెడ్డి, ఎదల్ల యాదవ రెడ్డిని సాదరంగా పలకరించి, ఆత్మీయంగా మాట్లాడారు. ఇద్దరి మధ్య జరిగిన ఈ పలకరింపు అక్కడి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపింది.ఈ భేటీలో ప్రధానంగా మహబూబాబాద్ జిల్లాలోని అభివృద్ధి కార్యక్రమాల పురోగతి, అలాగే రాబోయే రోజుల్లో జిల్లాలో కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా మరింత బలోపేతం చేసే వ్యూహాలపై చర్చ జరిగినట్లు సమాచారం. జిల్లాలో కాంగ్రెస్ శ్రేణులను ఏ విధంగా ముందుకు తీసుకెళ్లాలనే అంశంపై ముఖ్యమంత్రికి ఎదల్ల యాదవ రెడ్డి వివరణ ఇచ్చారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జిల్లా నేతకు ప్రాధాన్యతనిస్తూ, ప్రత్యేకంగా సమయం కేటాయించి మాట్లాడటం పట్ల మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ వర్గాలు సంతోషం వ్యక్తం చేస్తున్నాయి. భవిష్యత్తులో జిల్లా అభివృద్ధికి, పార్టీ పటిష్టతకు ఈ భేటీ దోహదపడుతుందని ఆకాంక్షిస్తున్నారు.

# వరంగల్ జిల్లాలో వైద్య ఆరోగ్యశాఖ సమీక్ష



## - నిర్లక్ష్యంపై డీఎంహెచ్ఓ ఆగ్రహం



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),అక్టోబర్15:** జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం వరంగల్ సమావేశ మందిరంలో బుధవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి (డీఎంహెచ్ఓ) డాక్టర్ బి.సాంబశివరావు అధ్యక్షతన వైద్యాధికారులు, పల్లె దవాఖానా వైద్యాధికారులు,సూపర్వైజర్లతో ఒక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ డాక్టర్ బి. సాంబశివరావు మాట్లాడుతూ...జిల్లాలో అసంక్రమిత వ్యాధుల (ఎన్సీడీ) నిర్ధారణ, చికిత్సల కార్యక్రమ వివరాలను పోర్టల్‌లో సకాలంలో అప్‌డేట్ చేయలేకపోయిన సిబ్బందిపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.ఎవరైనా నిర్లక్ష్యం వహించినట్లయితే వారిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలలో సామ్ (ఎస్ఎఎం- సేవేరే అక్యూట్ మాల్నిట్రిషన్), మామ్ (ఎంఎఎం- మోడరేట్ అక్యూట్ మాల్నిట్రిషన్) పిల్లలను గుర్తించి వారికి తగిన చికిత్సలు అందించాలని ఆయన సూచించారు. అందుబాటులో లేని వైద్య చికిత్స అవసరమైన వారిని ఉన్నతమైన ప్రభుత్వ దవాఖానాలకు పంపాలని ఆదేశించారు. ఈ పోర్టల్‌లో వివరాల అప్‌డేట్ కోసం ఐసీడీఎస్ డిపార్ట్‌మెంట్ తో, వైద్య ఆరోగ్య శాఖ డిపార్ట్‌మెంట్ సమన్వయంతో పనిచేసి ఫలితాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు. మాతా శిశు ఆరోగ్య కార్యక్రమాలు నిరంతరాయంగా ఆశా కార్యకర్త నుండి వైద్యాధికారి వరకు సక్రమంగా సేవలు అందిస్తూ, ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని కోరారు. ప్రోగ్రామ్ అధికారులు ప్రతి కార్యక్రమాన్ని నిశితంగా పర్యవేక్షించి (మానిటరింగ్) సత్ఫలితాలను రాబట్టాలని సూచించారు. ఎవరైనా విధులను నిర్లక్ష్యం చేసినట్లయితే వారిపై సిసిఏ రూల్స్ ప్రకారం కఠిన చర్యలు ఉంటాయని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ ప్రకాష్, ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ రవీందర్,డాక్టర్ ఆచార్య, వైద్యాధికారులు,పల్లె దవాఖానా డాక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రానికి ప్రత్యేక హెూదా విషయంలో అన్యాయం చేసిన నాయకులు గో బ్యాక్

**- నల్ల జెండాలు ప్రదర్శిస్తూ వామపక్షాలు సిపిఐ, సిపిఎం నాయకులు నిరసన**




**తొలి అక్షరం/పత్తికొండ అక్టోబర్ 15:-** రాష్ట్ర విభజన జరిగిన ఆంధ్రప్రదేశ్ రాయలసీమకు ప్రత్యేక హెూదా కల్పిస్తామని మాయమాటలు చెప్పి రాయలసీమకు తీరని ద్రోహం చేసిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గో బ్యాక్.. గో బ్యాక్.. అంటూ వామపక్ష పార్టీలైన సిపిఐ, సిపిఎం నాయకులు కర్నూలు జిల్లా పత్తికొండలో నిరసన ధర్నా కార్యక్రమం నిర్వహించారు. బుధవారం పత్తికొండ పట్టణంలో వామపక్షా నాయకులు నల్లజెండాలు బ్యాడ్జీలు చేతబట్టి నిరసన ర్యాలీ చేపట్టారు. అనంతరం స్థానిక నాలుగు స్తంభాల మండపం వద్ద ఏర్పాటుచేసిన నిరసనను ఉద్దేశించి సీనియర్ నాయకులు భీమ లింగప్ప, రంగారెడ్డిలు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి కోసం పాటుపడతామని మాయమాటలు చెప్పిన నరేంద్ర మోడీ 16న కర్నూలుకు వస్తున్నారని, ఈ పర్యటనతో కర్నూలుకు ఒరిగిందేమీ లేదని ఆదాని, అంబానీ కంపెనీలకు ఇక్కడి సంపదను కట్టబెట్టేందుకే ఈ సూపర్ జిఎస్టి కార్యక్రమమని ఎద్దేవా చేశారు. రాయలసీమ ప్రజలు కళ్ళు తెరిచి జరుగుతున్న మోసాన్ని గ్రహించాలన్నారు. ప్రజలకు చేస్తున్న మోసం ఎన్ని రోజులు సాగదని త్వరలో ప్రజలే బుద్ధి చెప్పే సమయం వస్తుందని అన్నారు సిపిఐ, సిపిఎం నాయకులు పాల్గొన్నారు.